షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 198 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 1 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 198 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 1 June 2024 PAGES : 8 PRICE : 3/-


## నిప్పుల కుంపటిపై ఉత్తరాది రాష్ట్రాలు

- నాగపూర్‌లో 56 డిగ్రీల ఉష్ణోగ్రత
- అనేక రాష్ట్రాల్లో ప్రచండ వేడిమి
- పలు రాష్ట్రాల్లో 50 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు
- ఎండలు, వడగాడ్పులతో ప్రజల ఇక్కట్లు
- నైరుతి రుతుపవనాల రాకతో వాతావరణం చల్లబడుతుందన్న నిపుణులు







# అందరి కళ్లు ఎగ్జిట్ పోల్స్‌పైనే!

### విజయంపై సస్పెన్స్

### ఆతృతతో ఎదురు చూస్తున్న నేతలు

### రేపు సాయంత్రం ఎగ్జిట్ పోల్స్



**అమరావతి**

దేశంలో సార్వత్రిక ఎన్నికల ఆఖరి దశ పోలింగ్ శనివారం జరగనున్నాయి. సాయంత్రం పోలింగ్ ముగిసిన వెంటనే వివిధ మీడియా సంస్థలు, ఏజెన్సీలు నిర్వహించిన ఎగ్జిట్స్ పోల్స్‌ను విడుదల చేయనున్నారు. ఎగ్జిట్స్ పోల్స్ వాస్తవానికి దగ్గరగా ఉంటాయని ఇటు రాజకీయ పార్టీల నేతలు అటు పార్టీ అభిమానులు భావిస్తుంటారు. ఎగ్జిట్ పోల్స్ ప్రకటన తర్వాత దాదాపు ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో విజేత ఎవరనేది దాదాపుగా ఓ నిర్ణయానికి రావచ్చు. దీనికోసమే ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎవరు విజయంసాధిస్తారనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతున్నది. పెరిగిన ఓట్లు తమకే పడ్డాయని వైసీపీ,కూటమి వర్గాలు చెబుతున్నాయి.మహిళా ఓటర్లే డిసైడ్ ఫ్యాక్టర్ అని తేలడంతో వైసీపీ గట్టిగా తామే మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని చెబుతున్నారు. కూటమి వర్గాలు పెరిగిన ఓట్లు తమవా కావా అనే మీమాంసలో పడ్డారు. జ్యోతిష్యులు కూడా రెండు వర్గాలుగా చేరి వారి జోస్యాలు వారు చెబుతున్నారు. కొన్ని నెలల పాటు ఎన్నికల ప్రచారంలో మునిగిపోయిన వివిధ పార్టీలకు చెందిన నేతలు కొంత ఉపసమనం కోసం విహారయాత్రలకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లారు. ప్రధాన మంత్రి -మిగతా 2లో

# కూటమి విజయంలో సందేహాలు అవసరం లేదు



**అమరావతి**

ఏపీ టీడీపీ నేతలు ఇవాళ హైదరాబాదులో తమ పార్టీ అధినేత చంద్రబాబును కలిశారు. చినరాజప్ప, అఖిలప్రియ, ప్రభాకర్ చౌదరి, నాగుల్ మీరా, రామాంజనేయులు తదితరులు చంద్రబాబు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారితో పలు అంశాలపై చర్చించారు. పోలింగ్ ట్రెండ్, జూన్ 4న కౌంటింగ్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఫలితాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని, కౌంటింగ్ కు ముందే టీడీపీ అభ్యర్థులందరూ తమ నియోజకవర్గాలకు చేరుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సమస్యాత్మక నియోజకవర్గాల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అంతకుముందు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి విజయంలో సందేహాలు అవసరం లేదని, అలాగని శ్రేణులు ఉదాసీనంగా ఉండరాదని అన్నారు. కౌంటింగ్ సమయంలో టెన్షన్ పడొద్దని, ఎవరూ తొందరపాటు చర్యలకు దిగొద్దని చంద్రబాబు స్పష్టం చేశారు. కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టీడీపీ దృష్టి సారించింది. ఓట్ల కౌంటింగ్ హాల్లో -మిగతా 3లో

## జస్టిస్ శేష సాయి సేవలు అమూల్యం

### హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్




**అమరావతి**

ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ ఎవి శేష సాయి అందించిన సేవలు ప్రసంశ నీయమైనవని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ ఎవి శేష సాయి పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ -మిగతా 2లో

## 3,524 వాహనాలు స్వాధీనం

### 307 లీటర్ల మద్యం పట్టివేత

### పాత నేరస్తుల ఇళ్లలో సోదాలు.. 16 మంది అరెస్టు

### రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కార్డన్ సెర్చ్ ఆపరేషన్

### డిజిపి హరీష్ కుమార్ గుప్తా



**అమరావతి**

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఎస్పీల ఆద్వర్యంలో కార్డన్ %ఽ% సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ కార్డన్ సెర్చ్ లో జిల్లా పరిధిలోని ముఖ్యమైన కూడళ్లు, గ్రామా శివారులు, అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్ళు, పలు షాపులు, గడ్డి వాములు, ఇతర ప్రాంతాల్లో అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, రికార్డులు లేని వస్తువులు, వాహనాలు మొదలైన వాటివి గుర్తించేందుకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి, కొత్తవారు, అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచ్చరిస్తున్నారు. కార్డన్ సెర్చ్ లో వాహనాల రికార్డులను పరిశీలించి సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి ఇప్పటి వరకు 579 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని 3524 వాహనాలు స్వాధీనం. -మిగతా 2లో

## బాధ్యతలు స్వీకరించి.. పదవీ విరమణ చేసి..

### ముగిసిన ఐపీఎస్ అధికారి ఏబీవీ పదవీకాలం



**అమరావతి**

బాధ్యతలు స్వీకరించిన రోజే పదవీ విరమణ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు (ఏబీవీ) అన్నారు. విజయవాడలో ప్రింటింగ్, స్టేషనరీ అండ్ స్టోర్స్ పర్చేజ్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల తర్వాత ఇదే ఆఫీసులో ఛార్జ్ తీసుకుంటున్నా. నాకు అభినందనలు తెలిపేందుకు వచ్చిన వారికి కృతజ్ఞతలు. శుక్రవారం బాధ్యతలు తీసుకొని అదే రోజు సాయంత్రం పదవీ విరమణ చేసే అవకాశం నాకు మాత్రమే వచ్చిందని అన్నారు. తెలుగుదేశం హయాంలో పోలీసు శాఖకు సంబంధించి విదేశీ పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవినీతి జరిగిందని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసిన -మిగతా 2లో

# జస్టిస్ శేష సాయి సేవలు అమూల్యం

-మొదటి పేజి తరువాయి

రాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయి సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. 1962లో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో సామాన్య కుటుంబంలో పుట్టిన జస్టిస్ శేషసాయి భీమవరంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పిదప ఏలూరు సిఆర్ రెడ్డి కళాశాలలో న్యాయశాస్త్రం పూర్తి చేసి 1987లో న్యాయవాదిగా ఎన్రోల్ అయ్యారని గుర్తు చేశారు.2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా, 2014లో న్యాయమూర్తిగా పదోన్నతి పొంది న్యాయమూర్తిగా విశిష్ట సేవలందించారని తెలిపారు. జస్టిస్ శేషసాయి సహనానికి పెట్టింది పేరుగా న్యాయ వ్యవస్థలో అమూల్యమైన సేవలు అందించారని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. జస్టిస్ ఎవి శేషసాయి న్యాయమూర్తిగా తన కెరీర్ లో సుమారు 23 వేల కేసులను పరిష్కరించడం జరిగిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో ఇంచుమించు అన్నివిభాగా ల్లోను జస్టిస్ శేషసాయి పనిచేసి మంచి సేవలందించారని కొనియాడారు.ముఖ్యంగా ఎపి లీగల్ సర్వీసెస్ అధారిటీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గా జస్టిస్ శేష సాయి సేవలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఠాకూర్ ప్రత్యేకంగా ప్రసంశించారు.అలాగే వివిధ జాతీయ బ్యాంకుల సిబ్బందికి నైపుణ్య శిక్షణ అందించారని అన్నారు.అంతేగాక విశాఖపట్నం,రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాల్లో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారని చెప్పారు.వివిధ న్యాయ కళాశాలలు,విశ్వ విద్యాలయాల్లో విద్యార్థులకు న్యాయ పరమైన అవగాహన కల్పించేందుకు జస్టిస్ శేషసాయి కషి చేశారని తెలిపారు.జస్టిస్ శేష సాయి వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సాగాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆకాంక్షించారు. పదవీ విరమణ చేయనున్న న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయి మాట్లాడుతూ ముందుగా తన న్యాయమూర్తిగా తన కెరీర్ లో సహాయ సహకారాలు అందించిన ప్రస్తుత ప్రధాన న్యాయ మూర్తి సహా పూర్వపు ప్రధాన న్యాయమూర్తులు,న్యాయమూర్తులు, న్యాయవాదులు,తన ఫేషీ అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విభజన జరిగి ఎపికి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు సమయంలో తాత్కాలిక వసతుల ఏర్పాటులో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని గుర్తు చేశారు.ఆసయమంలో విజయవాడ,గుంటూరు న్యాయవాదులు అందించిన సహాయ సహకారాలను గుర్తు చేసుకుంటూ వారందరికీ ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ అసోసియేషన్ దేశంలోని అత్యుత్తమ బార్ అసోసియేషన్లలో




ఒకటని జస్టిస్ ఎవి శేషసాయి ఈసందర్భంగా పేర్కొన్నారు. న్యాయ మూర్తిగా తాను ఫిజికల్ గా పదవీ విరమణ చేస్తున్నప్పటికీ ఎల్లప్పుడూ తన మనసంతా ఇక్కడే ఉంటుందని జస్టిస్ శేషసాయి అన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.నాగిరెడ్డి మాట్లాడుతూ జస్టిస్ ఎవి శేషసాయి పలు సివిల్, క్రిమినల్ చట్టాలకు సంబంధించి అనేక అంశాల్లో చురుకైన పాత్రపోషించి న్యాయ వ్యవస్థకు మంచి సేవలు అందించారని కొనియాడారు.హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం మాట్లాడుతూ జస్టిస్ శేషసాయి న్యాయమూర్తిగా అనేక అంశాల్లో కీలకమైన తీర్పులు ఇచ్చారని గుర్తు చేశారు.అంతేగాక లీగల్ అవేర్నెస్ కు సంబంధించి అనేక సెమినార్లు, సింపోజియంలు నిర్వహించి అవగాహన కల్పించారని చెప్పారు.ఎపి హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ 25 ఏళ్ళు న్యాయవాదిగా,11 సంవత్సరాలు న్యాయమూర్తిగా జస్టిస్ శేషసాయి న్యాయ వ్యవస్థలో విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈవీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు,రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి సత్య ప్రభాకర్ రావు,హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు,పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియనిర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అధారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో లోకలా... నాన్ లోకల్

**నెల్లూరు :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గానికి రాజకీయంగా చాలా ప్రాధాన్యం ఉంది. ఈ నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు విజేతని నిర్ణయిస్తారు. ఈ సారి అక్కడ విజయం వైసీపీ, టీడీపీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కోవూరు, ప్రకాశం జిల్లాలోని కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాలు నెల్లూరు పార్లమెంట్ స్థానం పరిధిలోకి వస్తాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ముఖ్యనేతలు ఇక్కడి నుంచి ఎంపీలుగా గెలిచారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హవా ఎక్కువగా కొనసాగింది. ఈ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షల79 వేల359మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 8 లక్షల 23 వేల 699 మంది. మహిళలు 8 లక్షల 55 వేల 476మంది ఉన్నారు.అయితే ఈ సారి నెల్లూరు లోక్‌సభ సెగ్మెంట్లో ఎన్నికల అత్యంత కాస్టీగా జరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది .. ఆర్థిక, అంగ బలం కలిగిన అభ్యర్థులు ఇక్కడ పోటీ చేయడంతో ఏపీలో నెల్లూరు పార్లమెంటు స్థానం గెలుపుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. హేమా హేమీలు రాజకీయాల్లో తలపండిన నేతలు ఇక్కడ నుంచే చక్రం తిప్పారు.హుందా రాజకీయాలకు పెట్టింది పేరైన నెల్లూరు నుంచి గెలిచిన నేతలు వ్యక్తిగత విమర్శలను పక్కనపెట్టి .. రాజకీయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకోవడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పని చేశారు. అలాంటి నెల్లూరు పార్లమెంట్ సెగ్మెంట్లో ఈ సారి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, విజయసాయిరెడ్డిలు పోటీ పడ్డారు. ఇద్దరూ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే మొదటిసారి కావడం.. టీడీపీ, వైసీపీలు నెల్లూరు ఎంపీ స్థానాన్ని ప్రెస్టేజియస్‌గా తీసుకోవడంతో గెలిచేదెవరనేది ఆసక్తి రేపుతుంది.నెల్లూరు పెద్దారెడ్డి.. సినిమాల్లో తరచు వినిపించే డైలాగ్.. దానికి తగ్గట్లే నెల్లూరు రాజకీయమంతా పెద్దారెడ్ల చుట్టే తిరుగుతుంటుంది. అలాంటి ఇద్దరు పెద్దారెడ్ల మధ్య పోటీ రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతుంది. అసలు నెల్లూరు బరిలో విజయసాయిరెడ్డి పోటీ చేస్తారని ఎవరూ అనుకోలేదు. 2028 జూన్ వరకు అంటే ఇంకా నాలుగేళ్లకు పైగా రాజ్యసభ పదవీకాలం ఉన్న విజయసాయిరెడ్డి వైసీపీ అధ్యక్షుడు జగన్ నిర్ణయంతో పోటీ చేయాల్సి వచ్చింది. వైసీపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి పదవీకాలం గత నెలలోనే ముగిసింది.వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా 2019 ఎన్నికల్లో చక్రం తిప్పారు వేమిరెడ్డి.. ఆ ఎన్నికల్లో నెల్లూరు ఎంపీ స్థానంతో పాటు జిల్లాలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో వైసీపీ గెలిచింది. ఆ క్రమంలో వైసీపీలో హీరో అయిపోయిన వేమిరెడ్డిని జిల్లా పార్టీ నేతలు ఆరాధ్యదైవంలా కొలిచారు. కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అయితే వేమిరెడ్డి దంపతులను ఆదిదంపతులని బహిరంగంగానే ఆకాశానికి ఎత్తేసిన సందర్భాలున్నాయి. అలాంటాయన ఈసారి తెలుగుదేశం పార్టీ నుంచి పోటీలో నిలబడ్డారు. వైసీపీ నుంచి నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా ఖరారైన వేమిరెడ్డి.. ఎన్నికలకు ఎన్నికలకు కొద్ది రోజుల ముందు.. జగన్ నిర్ణయాలతో విసిగిపోయి టీడీపీలో చేరి పోటీచేశారు. తన గెలుపు ఖాయమని.. జిల్లాల్లో పదికి పది అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ గెలవబోతుందని ముందే ప్రకటించారు.వేమిరెడ్డి నిర్ణయంతో షాక్ అయిన వైసీపీ.. ఆయన ధీటైన అభ్యర్థి కోసం వెతికివెతికి చివరికి విజయసాయిరెడ్డిని రంగంలోకి దింపింది. బడాబాబులైన ఆ ఇద్దరు పెద్దారెడ్ల పోటీతో పోలింగ్ సరళి ఎవరికి సానుకూలంగా మారిందన్న దానిపై రకరకాల విశ్లేషణలు వినిపస్తున్నాయి. మరి కొద్ది రోజుల్లో వెలువడనున్న ఫలితాలపై ఎవరి లెక్కలు వారు వినిపిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు తమను గట్టేకిస్తుందని వైసీపీ నేతలు భావిస్తున్నారు. జగన్ నవరత్నాలే వారికి ఆశాదీపాలుగా కనిపిస్తున్నాయి.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెన్నుపోటు పొడిచి పార్టీ మారారని ప్రచారంలో వైసీపీ నేతలు ఊదర గొట్టారు. అయితే వివాదరహితులుగా పేరున్న వేమిరెడ్డి తమ పార్టీ నుంచే వైసీపీలోకి వెళ్లి.. అవమానాలు ఎదుర్కొని బయటకు వచ్చారని టీడీపీ నేతలు తన కాన్వాసింగ్‌లో కౌంటర్లు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో వైసీపీకి కాలం చెల్లిందని అందుకే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి బడా నేతలు కూడా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారని ఆ పార్టీ నాయకులు చెప్పుకొచ్చారు .. ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని మంచి చేయడమే గాని చెడు చేయడం తెలియని నేతగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఉన్న పేరుతో తమ పార్టీ గెలుపు ఖాయమని తెలుగుదేశం పార్టీ నాయకులు గట్టిగా నమ్ముతున్నారుమొత్తానికి వేమిరెడ్డి, విజయసాయిలు సర్వశక్తులొడ్డి ప్రచార పర్వాన్ని ముగించారు. వారి భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేసే వరకు వారు చేయాల్సినవన్నీ చేశారు. ఇద్దరూ కలిసి నెల్లూరు రాజకీయాల్ని అత్యంత కాస్టీగా మార్చేమయడంతో .. ఓటరు తీర్పుపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.

# సీఎం, డిప్యూటీ సీఎంకు చేతబడి.. ఏ రాష్ట్రంలో అంటే?

**బెంగళూరు:** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సంచలన ఆరోపణలు చేశారు. రాజకీయ ప్రత్యర్థులు తనకు, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు వ్యతిరేకంగా కేరళలోని ఓ దేవాలయంలో అఘోరాలు, తాంత్రికుల ద్వారా చేతబడి చేయిస్తున్నారని చెప్పడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఇదంతా తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకే చేస్తున్నారన్నారు. కేరళలోని రాజరాజేశ్వరి ఆలయానికి సమీపంలోని ఏకాంత ప్రదేశంలో అఘోరాలతో ప్రత్యేక యాగం నిర్వహిస్తున్నట్లు తనకు పక్కా సమాచారం అందిందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకే ప్రత్యర్థులు తమపై ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. శత్రువులను నిర్మూలించే 'రాజ కంటక', 'మరణ మోహన స్తంభన' యాగాలు చేయిస్తున్నారని, పూజలో పాల్గొన్న వారే దీని గురించి తమకు తెలిపారని సంచలన విషయాలు వెల్లడించారు. అఘోరాల ద్వారా 21ఎర్ర మేకలు, మూడు గేదెలు, 21నల్లగొర్రెలు, 5పందులను సైతం చేతబడిలో బలి ఇస్తున్నారని తెలిపారు. బీజేపీ, జేడీ-ఎస్ నాయకులు చేతబడి చేయిస్తున్నారా అని పలువురు మీడియా ప్రతినిధులు అడిగినప్పుడు.. కర్నాటకకు చెందిన రాజకీయ నాయకులే అంటూ శివకుమార్ బదులిచ్చారు. "దీన్ని ఎవరు చేయిస్తున్నారో నాకు తెలుసు, వారు తమ ప్రయత్నాలను కొనసాగించనివ్వండి, నేను ఇబ్బంది పడను, అది వారి విశ్వాసానికే వదిలేస్తున్నా. నేను నమ్మిన శక్తి నన్ను రక్షిస్తుంది" అని శివకుమార్ చెప్పారు. ఎవరు నిర్వహిస్తున్నారో



చెప్పమంటూ మీడియా ప్రతినిధులు ఒత్తడి చేయగా అందుకు ఆయన నిరాకరించారు. దీనిపై మీడియానే దర్యాప్తు చేయాలంటూ బదులిచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం శివకుమార్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలపై స్పందించారు. జూన్ 2న బెంగళూరులో శాసనసభ్యుల సమావేశం ఉంటుందని ప్రకటించారు. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలందరినీ ఆహ్వానించామన్నారు. ఈ సమావేశంలో పార్టీ వ్యవహారాలు, ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించనున్నట్లు తెలిపారు. %మీాజ% ఎన్నికలకు సంబంధించి "300మంది అభ్యర్థుల్లో 65మందిని షార్ట్‌లిస్ట్ చేశామని వెల్లడించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు డాక్టర్ యతీంద్ర తన తండ్రి కోసం ఎమ్మెల్యే సీటు వదులుకున్నప్పటి నుంచి ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలనే నిబద్ధతతో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పరాజయం పాలైన వారితోపాటు ప్రముఖ నేతలు టికెట్లు కోరుతున్నారని, ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసిన అభ్యర్థులనూ పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు.ఖ

# దేవుడి పట్ల విశ్వాసం ఉంటే ఇంట్లో ధ్యానం చేసుకోండి

"రాజకీయాలు, మతం రెండింటినీ ఒకే గాట కట్టరాదు. వేర్వేరుగానే వాటిని ఉంచాలి. ఒక మతానికి చెందిన వ్యక్తి మీతో ఉండొచ్చు, మరొకరు మీకు దూరంగా ఉండొచ్చు. మతపరమైన భావోద్వేగాలను ఎన్నికలతో ముడిపెట్టరాదు. ఆయన (మోదీ) కన్యాకుమారి వెళ్లి డ్రామా అడబోతున్నారు. ఇందుకోసం భారీగా పోలీసు అధికారులను విధుల్లో ఉంచాల్సి వస్తుంది. తద్వారా ఎంతో ప్రజాధనం వృథా అవుతుంది. మీరు చేసే 'షో' వల్ల దేశానికి కీడు జరుగుతుంది. మీకు భగవంతుడి మీద విశ్వాసం ఉంటే ఆ పనేదే ఉంట్లోనే చేసుకోవచ్చు" అని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**ప్రజలు ఆయన నాయకత్వాన్ని అంగీకరించడం లేదు**

ప్రధాని మోదీ ఏమి చెప్పినప్పటికీ దేశ ప్రజలు మాత్రం ఆయన నాయకత్వాన్ని అంగీకరించరాదనే నిర్ణయానికి వచ్చినట్టు ఖర్గే తెలిపారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఈ ఎన్నికల్లో ప్రధానాంశాలుగా ఉన్నాయన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాలు ప్రజల మనసుల్లో ఉన్నాయి. ఆంధ్రాలో వాళ్లు (బీజేపీ) కొన్ని సీట్లు గెలుచుకోవచ్చు, కానీ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్ ఉంది. యూపీలో కూడా కూటమి కారణంగా మాకు మరిన్ని సీట్లు వస్తాయని ఆయన చెప్పారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.

## అందరి కళ్లు ఎగ్జిట్ పోల్స్‌పైనే!

-మొదటి పేజి తరువాయి

నరేంద్రమోదీ ఆఖరి దశ ఎన్నికల ప్రచారం ముగియగానే కన్యాకుమారి వెళ్లారు. అక్కడ వివేకానంద రాక్ లో మూడు రోజులపాటు ధ్యానం చేయనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రచారం ముగియడంతో నేరుగా తిరుమలకు వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు విదేశాల నుంచి బుధవారం హైదరాబాద్ వచ్చారు. వచ్చీ రాగానే విజయావకాశాలపై పార్టీ నేతలతో సమీక్షించారు. అదేవిధంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తోనూ వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లండన్ నుంచి శుక్రవారం అమరావతికి చేరుకున్నారు.

**గెలుపుపై కాదు.. మెజార్టీపై బెట్టింగ్‌లు**

గతంలో విజయావకాశాలపై బెట్టింగ్‌లు జరిగేవి. ఈసారి ట్రెండ్ మార్చి జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు ఇతర ముఖ్యనేతల మెజార్టీలపై బెట్టింగ్‌ల జోరు పెంచారు. శనివారం విడుదలయ్యే ఎగ్జిట్ పోల్స్‌తో రాష్ట్రంలో మళ్లీ రాజకీయ సందడి పెరిగి ఫలితాలు విడుదలయ్యే 4వ తేదీ వరకు ఉత్కంఠ నెలకొనే అవకాశం ఉంది.

## 3,524 వాహనాలు స్వాధీనం

-మొదటి పేజి తరువాయి

16 మంది అరెస్టు , 307 లీటర్ల మద్యం, 67 లీటర్ల ఎన్.డి.పీ.ఎల్ లిక్కర్,1,400 లీటర్ల పులియబెట్టిన బెల్లంను స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించి.. పదవీ విరమణ చేసి..

-మొదటి పేజి తరువాయి

విషయం తెలిసిందే. కోర్టు ఆదేశాల మేరకు ఏబీవీని సర్వీసులోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం శుక్రవారం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఏబీవీపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను ఇటీవల కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) ఎత్తివేసింది. ఇవాళే ఏబీ వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను సర్వీసులోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ కమిషనర్ ఆయనకు పోస్టింగ్ ఇచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనంతరం విజయవాడలోని కార్యాలయంలో ఏబీవీ బాధ్యతలు స్వీకరించారు.

## హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలన్న అంశాన్ని ఏపీ రాజకీయ పక్షాలు వెంటనే లేవనెత్తాలి

**మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ**

**2014లో విడిపోయిన తెలంగాణ, ఏపీ**

**విభజన చట్టం ప్రకారం పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్**

**జూన్ 2తో ముగియనున్న గడువు**

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్-5 ప్రకారం హైదరాబాద్ నగరం ఏపీ, తెలంగాణలకు పదేళ్లు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్న సంగతి తెలిసిందే. జూన్ 2వ తేదీతో ఆ గడువు ముగిసిపోనుంది. ఈ నేపథ్యంలో, సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. హైదరాబాద్ ను ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పదేళ్లకు మించి కొనసాగించాలనే అంశాన్ని ఏపీలోని అన్ని రాజకీయ పార్టీలు వెంటనే లేవనెత్తాలని పిలుపునిచ్చారు. ఇదే అంశంపై లక్ష్మీనారాయణ కొన్ని రోజుల కిందట కూడా స్పందించారు. ఏపీకి ఇంత వరకు రాజధాని ఏర్పడనందున, హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు పొడిగిస్తూ భారత రాష్ట్రపతి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు.

## కూటమి విజయంలో సందేహాలు అవసరం లేదు

-మొదటి పేజి తరువాయి

ఏ విధంగా వ్యవహరించాలి అనే అంశంపై చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లకు పార్టీ కార్యాలయంలో శుక్రవారం ట్రైనింగ్ ఇచ్చారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ రోజు గొడవలు జరిగే అవకాశం ఉందని ఇప్పటికే వైసీపీ నేతల వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది. ఓటమి భయంతో వైసీపీ ఏజెంట్లు ఘర్షణకు దిగబోతున్నారని ఇప్పటికే వెల్లడైంది. ఈ నేపథ్యంలో కౌంటింగ్ హాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ విధంగా వ్యవహరించాలన్న అంశంపై టీడీపీ సీనియర్ నేతలు, ఏజెంట్లకు సలహాలు, సూచనలు చేశారు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వైసీపీ పోలింగ్ ఏజెంట్లను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఈరోజు టీడీపీ సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకోనుంది. కౌంటింగ్ రోజున ఏ విధంగా వ్యవహరించాలి, కౌంటింగ్ ప్రక్రియ ఎలా ఉండబోతోంది.. తదితర అంశాలపై పూర్తి స్థాయిలో ట్రైనింగ్ ఇచ్చారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. టీడీపీ న్యాయవాది గుడిపాటి లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సజ్జలపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీ పోలింగ్ ఏజెంట్లను రెచ్చగొట్టే విధంగా సజ్జల చేసిన వ్యాఖ్యలపై లక్ష్మీనారాయణ, టీడీపీ నేతలు నిన్న ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం వైసీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. రూల్స్ పాటించే వారు కౌంటింగ్‌కు అక్కరలేదని, వాదించే వారు మాత్రమే వెళ్ళాలని రామకృష్ణా రెడ్డి చెప్పారు. సజ్జలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు న్యాయవాది లక్ష్మీనారాయణకు పోలీసులు సమాచారం ఇచ్చారు. పోల్ మేనేజ్ మెంట్ తరహాలోనే కౌంటింగ్ డే మేనేజ్ మెంట్ కూడా చేయగలిగితేనే ఎన్నికల్లో తమకు గెలుపు సాధ్యమని వైసీపీ భావిస్తోంది. ఈ క్రమంలోనే కౌంటింగ్ ఏజెంట్లకు తాజాగా సజ్జల రామకృష్ణారెడ్డి కౌంటింగ్ మేనేజ్‌మెంట్ క్లాస్ తీసుకున్నారు. రూల్స్ అంటూ మడి కట్టుకుని కూర్చొని ఏ ఒక్క ఓటునూ వదిలేయొద్దని.. వైసీపీ టార్గెట్ ఏంటో తెలుసుకుని కౌంటింగ్ రోజు పని చేయాలన్నారు. అవసరమైతే రూల్స్ దాటి అయినా పనిచేయాలని సూచించారు. రూల్స్‌ను తమకు అనుకూలంగా మార్చుకుని, ప్రత్యర్థులకు ఎలాంటి ఛాన్స్ లేకుండా చేయాలని సూచించారు. ప్రతీ కౌంటింగ్ ఏజెంట్‌కు ఈ విషయాలన్నీ క్లియర్‌గా అర్థమయ్యేలా చెప్పాలని ఛీఫ్ కౌంటింగ్ ఏజెంట్లకు సజ్జల తెలిపారు.

## 14 వేల మందికి ఫ్రీ ఎడ్యుకేషన్

**విజయవాడ :** రైట్ టూ ఎడ్యుకేషన్ పథకం కింద ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో 14వేల మంది చిన్నారులకు ఉచితంగా ఒకటో తరగతిలో అడ్మిషన్లు కల్పించారు. మే 30వ తేదీలోగా విద్యార్థులు అడ్మిషన్లు ఖరారు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.:ఉచిత విద్య పథకంలో విద్యార్థులు చేరడానికి గడువును పెంచుతున్నట్లు ఏపీ విద్యా శాఖ ప్రకటించింది. ఉచిత నిర్బంద విద్యాహక్కు చట్టం సెక్షన్12(1) (అ) ప్రకారం 2023-2024 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం సీట్లను పేదలకు కేటాయించాల్సి ఉంది. ఎః/ఎఅూఇ/అఃూఇ/ఙఃబిజీబివ సిలబస్ అమలు చేస్తున్న పాఠశాలలలో 1 వ తరగతిలో ఎంపికైన విద్యార్థులు బడిలో చేరేందుకు గడువు పెంచినట్లు పాఠశాల విద్య కమిషనర్ స్.సురేష్ కుమార్ తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆర్జేడీలకు, డీఈవోలకు కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ గారు ఆదేశాలు జారీ చేశారు.ఉచిత నిర్బంద విద్యాహక్కు చట్టం సెక్షన్12(1) (అ) ప్రకారం 2023-2024 విద్యా సంవత్సరంలో అన్ని రకాల బడుల్లో అడ్మిషన్లు కేటాయించారు. మొదటి విడత ఫేజ్1లో అడ్మిషన్ కేటాయించని పిల్లలతో పాటు రెండవ విడతలో దరఖాస్తు చేసుకున్న పిల్లలకు లాటరీ ద్వారా 14192 మంది విద్యార్థులను ఉచిత నిర్బంధ విద్య పథకానికి ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థుల జాబితా లను, వారికి కేటాయించిన పాఠశాలల వివరాలను జిల్లాల వారీగా జిల్లా విద్యాశాఖాధికారులు మరియు అడిషల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, ఆర్జేడీలకు పంపారు. ఎంపికైన విద్యార్థుల తల్లి తండ్రులకు, వారికి కేటాయించన పాఠశాలల వివరాలు, ఇతర సమాచారాన్ని తెలియచేశారు. జిల్లా విద్యాశాఖాధికారులు మరియు అడిషల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష కార్యాలయాల ద్వారా , విద్యార్థులకు కేటాయించిన పాఠశాలల్లో 28వ తేదీలోగా చేరాలని సూచించారు. ఆ గడువును మరో రెండ్రోజులు పెంచుతూ పాఠశాలవిద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది.రైట్ టూఎడ్యుకేషన్ కింద అడ్మిషన్లు పొందిన వారు జూన్ 30వ తేదీలోగా వారికి కేటాయించిన పాఠశాలల్లో అడ్మిషన్లు పొందాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బాధ్యత మరిచిన ఖాకీ



## సకాలంలో స్పందించని 108

## గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

## కేసు లేదు మామూలు ఇచ్చేయండి

## మృతదేహాన్ని తీసుకుని వెళ్లండి

## సంచలనంగా మారిన పోలీసుల వ్యాఖ్యలు

**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, మే 31)**

బాధ్యత మరిచిన ఖాకీలు. సకాలంలో 108 స్పందించకపోవడంతో లారీ డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కే బిట్రగుంట వద్ద జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. మామూలు ఇచ్చేయండి భౌతిక కాయాన్ని తీసుకుని వెళ్లండి అంటూ పోలీసులు వ్యాఖ్యలు జిల్లాలో సంచలనంగా మారాయి. మండలంలోని కే. బిట్రగుంట సమీపంలోనే జాతీయ రహదారిపై శుక్రవారం తెలంగాణ నుంచి మద్రాస్ వెళుతున్న సిమెంట్ లారీ డ్రైవర్ ఒక్కసారిగా గుండెపోటుతో కే బిట్రగుంట వద్దకు రాగానే లారీ డ్రైవర్ రాజేష్ (49)మృతి చెందాడు. స్థానికులు లారీ డ్రైవర్‌ను బతికించాలని సంకల్పంతో 108కు ఫోన్ చేసినా సకాలంలో స్పందించకపోవడంతో లారీ డ్రైవర్ రాజేష్ (49) మృతి చెందాడు అని స్థానికులు చెబుతున్నారు. సకాలంలో 108వాహన సిబ్బంది స్పందించి ఉంటే లారీ డ్రైవర్ మృతి చెంది ఉండేవాడు కాదని స్థానికులు పోలీసులకు తెలిపారు. ఇదిలా ఉంటే జరుగుమల్లి పోలీసులు ఎస్సై స్థాయి అధికారి కేసు లేదు, మామూలు ఇచ్చేయండి అంటూ రాజేష్ భౌతిక కాయాన్ని తీసుకొని పోండి ఇక్కడ ఏమి జరగలేదని చేతులు దులిపేసుకుంటూ రాజేష్ బంధువులకు పోలీసులు చెప్పడం స్థానికులను ముక్కున వేలేసేకునేలా చేసింది. ఓ బాధ్యత గల ఎస్సై స్థాయి అధికారి మాములు కోసం శవాల మీద పేలాలు ఏరుకున్న చందంగా ఎస్సై కేసు లేకుండా చేస్తాం మృతదేహాన్ని తీసుకొని వెళ్ళిపొండి ఇక్కడ ఎవరు చనిపోలేదు, ఏ ప్రమాదం జరగలేదని రికార్డులు నమోదు చేస్తామని ఎస్ఐ చట్టం జిల్లాలో సంచలనంగా మారింది. లంచాలిస్తే కేసులు నీరు కార్చడం ఇదేనని పోలీసుల వైఖరి తేటతెలమవుటంతో స్థానికులు హావాక్కయ్యారు. జరుగుమల్లి ఎస్ఐ లంచాలు ఇస్తే ఏవైనా చేస్తాం కేసులు మాఫీ చేస్తా అన్నట్లుగా (తరువాయి 4లో...)

## శ్రీవారిని దర్శించుకున్న శిద్దా దంపతులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 31)**

వివాహ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో తిరుమల శ్రీ వారిని దర్శించుకున్నారు. వేద పండితులు, ఆలయ అధికారులు రాఘవ రావు దంపతులకు వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేసారు.



# అక్రమంగా దాచి ఉంచిన విద్యుత్ పరికరాలు స్వాధీనం

### రూ.10 లక్షల విలువైన సబ్సిడీ విద్యుత్ సరఫరా పరికరాలు అక్రమ నిల్వల సమాచారం

### పెట్లూరులో విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు

### గంటల తరబడి వేచి ఉన్న విజిలెన్స్ అధికారులు

### ఎట్టకేలకు సంఘటన స్థలం వద్దకు చేరుకున్న సంబంధిత విద్యుత్ అధికారులు

### రాత్రి 8 గంటల దాటినా కొనసాగుతున్న విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 31)**

అవినీతికి కాదేదీ అనర్హం అన్న చందంగా ఎపిసిపిడిసిఎల్ పర్యవేక్షణలో ప్రకాశం జిల్లా కందుకూరు ఎలక్ట్రికల్ డివిజన్ కొండపి పెట్లురులో వెలుగు చూసిన విద్యుత్ పరికరాల అక్రమ నిల్వల సంఘటన సంచలన కలిగించింది. కొండపి మండలం పెట్లూరులోని ఒక వాడకం లేని ఇంటిలో దాచి ఉంచిన రైతులకు చెందాల్సిన సబ్సిడీ (తరువాయి 4లో...)



# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 31)**

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కనిగిరి కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కలిసారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్‌రెడ్డిని డాక్టర్ ఉగ్ర కలిసి అభినందనలు తెలిపారు. తెలంగాణా రాష్ట్రం మీ హయాంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించినట్లు డాక్టర్ ఉగ్ర షణ్ముఖ వెలుగు ప్రతినిధికి తెలిపారు. 2009 నుంచి 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డాక్టర్ ఉగ్రలు ఎమ్మెల్యేలుగా పనిచేశారు. ఐదేళ్ల కాలంలో ఇద్దరి మధ్య మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి. పేరుతో కాకుండా చొరవగా పిలుచుకునే స్నేహం వారిద్దరి మధ్య ఉంది. హైదరాబాద్‌లో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డాక్టర్ ఉగ్ర శనివారం హైదరాబాద్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ (తరువాయి 4లో...)



# పటిష్టంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ

### ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆయా కౌంటింగ్ కేంద్రాల్లో 14 టేబుళ్లు ఏర్పాటు

### ఈవీఎం ఓట్ల లెక్కింపు కేంద్రంకు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాలకు వెళ్లేందుకు సిబ్బందికి, ఏజెంట్లకు ప్రత్యేక మార్గాలు

### అందరికీ అర్ధమయ్యేలా సైన్ బోర్డులు

### కౌంటింగ్ రోజు విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్ దినేష్ కుమార్

### మూడంచెల విధానంలో బందోబస్తు

### 200 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు

### ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి బందోబస్తు

### కౌంటింగ్ రోజు 144 సెక్షన్ అమలు

### జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మే 31)**

సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్. దినేష్ కుమార్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలసి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ఒంగోలు పార్లమెంట్, 8 అసెంబ్లీ సెగ్మెంట్స్‌కు సంబంధించి ఒంగోలు శివారు ప్రాంతంలో ఉన్న రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆయా కౌంటింగ్ కేంద్రాల్లో 14 టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవీఎంల కౌంటింగ్ కోసం ప్రతి టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్వైజర్ ,(గజెటెడ్), ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, అదే విధంగా పోస్టల్ బాలెట్ కోసం ప్రతి టేబుల్ వద్ద ఒక సహాయ రిటర్నింగ్ అధికారి, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్ (గజెటెడ్) , ఇద్దరు కౌంటింగ్ అధికారులు (గజెటెడ్), ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. అదే విధంగా ఈటిపిబీస్ కు సంబంధించి ప్రతి టేబుల్‌కు ఒక సూపర్వైజర్ , ఒక అసిస్టెంట్, ఒక ఎ ఆర్ ఓ ఉంటారని అన్నారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు కేంద్రంకు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాలకు వెళ్లేందుకు సిబ్బందికి, ఏజెంట్లకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏయే బ్లాక్‌లలో ఏయే నియోజకవర్గాల లెక్కింపు జరుగుతుందో అందరికీ అర్ధమయ్యేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కోసం కౌంటింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు వారికి అవసరమైన శిక్షణా కార్యక్రమాన్ని కూడా విడతల వారీగా ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు విధులు కేటాయింపులో భాగంగా ఈ నెల 22వ తేదీన మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 2వ తేదీ 2వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను, అలాగే జూన్ 4న కౌంటింగ్ రోజు ఉదయం 6 గంటలకు 3వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ రోజున సుమారు 2400 మంది ఏజెంట్స్, 1500 మంది కౌంటింగ్ సిబ్బంది, సుమారు 1000 మంది పోలీసు సిబ్బంది కౌంటింగ్ విధులకు హాజరగుచున్నందున వారికీ వేరు వేరుగా గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ విధులకు హాజరయ్యే అభ్యర్థులకు, ఏజెంట్స్‌కు సిబ్బందికి వేరువేరుగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్కింగ్ ప్రదేశాల నుంచి కౌంటింగ్ ప్రదేశానికి డ్రాప్ చేయడానికి ప్రత్యేకంగా వాహనాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్ ఎమర్జెన్సీ కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల్లో బారీ కేడింగ్ ఏర్పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు, నిరంతరం విద్యుత్ సరఫరా, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు తాగునీరు, భోజన వసతి సౌకర్యాల కల్పనపై ప్రత్యేకంగా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పనిచేసి కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు, మీడియా వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అన్నీ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడం జరిగిందని కలెక్టర్ వివరించారు. మీడియా వారికి ప్రత్యేకంగా మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు రౌండ్ వారీ ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు మీడియా వారికి అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేలా ప్రతి నియోజక వర్గానికి ఒక పరిశీలకులను, అలాగే 300 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 4వ తేదీన రైజ్ ఇంజనీరింగ్ కళాశాల నందు జరగనున్న కౌంటింగ్ ప్రక్రియకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. మూడంచెల విధానంలో బందోబస్తు ఏర్పాట్లతో పాటు 200 సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయిలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుచున్నదని ఎస్పీ తెలిపారు. అలాగే కౌంటింగ్ రోజున జిల్లాలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎస్.పి వివరించారు. ఓట్ల లెక్కింపు కేంద్రంవద్దకు ఎలాంటి ఆయుధాలతో రాకూడదు, మత్తు పదార్థాలు సేవించి రాకూడదని, కౌంటింగ్ రోజున 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.

హొటళ్ళు, లాడ్జీల్లో ముమ్మర తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. కౌంటింగ్ రోజున ఎవరైనా విజయోత్సవాలు, ర్యాలీలు నిర్వహించాలన్నా తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కౌంటింగ్ రోజున ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంతవరణంలో పూర్తి చేయడానికి జిల్లా యంత్రాగానికి తమ వంతు సహకారం అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను, పోటీలో వున్న అభ్యర్థులను, ప్రజలను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా రెవెన్యు అధికారి శ్రీలత, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత మరిచిన ఖాకీ



ఎస్సై తీరు జిల్లా ప్రజలను అవాక్కుకు గురి చేసింది. ఇకనైనా బాధ్యత గల పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తప్ప లంచాల కోసం కేసులు మాఫీ చేయకూడదు. నిందితులకు శిక్ష పడాలి తప్ప నిజాయితీపరులకు శిక్ష పడకుండా చేయాలని మండల ప్రజలు జరుగుమల్లి ఎస్ఐ తీరును ప్రశ్నిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జరుగుమల్లి ఎస్ఐ లాంచావతారంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఉగ్ర




ఉగ్ర కనిగిరి నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం, పోలింగ్ పరిస్థితిపై వారిద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

# అక్రమంగా దాచి ఉంచిన విద్యుత్ పరికరాలు స్వాధీనం





విద్యుత్ పరికరాలను ఒంగోలు విజిలెన్స్ అధికారులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. పెట్లూరు లోని ఒక ప్రయివేటు నిరుపయోగంగా దాచి ఉంచిన విద్యుత్ పరికరాల నిల్వ సమాచారం అందుకున్న ఒంగోలు విద్యుత్ విజిలెన్స్ అధికారులు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న విజిలెన్స్ అధికారులు సంబంధిత విద్యుత్ అధికారికి సమాచారం ఇచ్చి వెంటనే సహకరించాలని అక్రమంగా దాచి ఉంచిన విద్యుత్ పరికరాలను తనిఖీ చేసేందుకు సహకారం ఇవ్వాలని కోరారు. కానీ రాత్రి 7 గంటల వరకు స్థానిక విద్యుత్ అధికారులు అందుబాటులోకి రాక పోవడం తో విద్యుత్ విజిలెన్స్ అధికారులు వేచి ఉండేక తప్పలేదు. ఎవరి స్థాయిలో వారు దీన్ని బయటికి రాకుండా చేయాలని చేసిన ప్రయత్నం కారణంగానే విజిలెన్స్ అధికారులు షుమారు నాలుగు గంటలకు పైగా నిరీక్షించాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు కొండపి విద్యుత్ అధికారులు సంఘటన ప్రదేశానికి చేరుకుని విజిలెన్స్ అధికారులకు సహకరించారు.దీంతో వాడుకలో లేని ప్రైవేట్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రైతులకు చెందాల్సిన ఉచిత విద్యుత్ పరికరాలను ఇంట్లో నుండి అక్రమంగా నిల్వ ఉంచిన విద్యుత్ పరికరాలను విద్యుత్ అధికారులు బయటికి తెచ్చారు. అక్రమంగా నిల్వ ఉంచిన విద్యుత్ పరికరాలను విద్యుత్ అధికారులు, విజిలెన్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఒంగోలు విద్యుత్ విజిలెన్స్ ఎడి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు









(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, మే 31)

మాజీమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి దంపతులు, ఆలయ ఇంచార్జి ఎమ్ వెంకటేశ్వర్లు, అభిమానులు ఆధ్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. చీమకుర్తి నగరానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు, వాసవి మహిళలు అభిమానులు ఆద్వర్యంలో శుక్రవారం వేడుకలు జరిగాయి. ఆలయంలో వేంచేసి వున్న సకల దేవతలకు శిద్దా రాఘవరావు దంపతుల పేరుతో విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా నాయకురాలు కొనిజేటి సువర్ణ, ఏ,అరుణ, పల్లపోతు పద్మ, గుర్రం లక్ష్మి, నాళం లక్ష్మి,శారద, ఆలయ మేనేజర్ అద్దంకి శ్రీరామ చంద్ర మూర్తి, ఎమ్.వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు జరిగే చోట నిబంధనలు

### చేయక పోతే కఠిన చర్యలు

### ఫీల్డ్ అసిస్టెంట్‌లకు హెచ్చరించిన ఏపిడి వెంకటస్వామి


(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, మే 31)

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేక ఉపాధి లేని వాటికి ఉపాధి హామీ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రదేశంకు నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. శుక్రవారం టంగుటూరు మండలం కందులూరు, మల్లవరప్పాడు గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఏపీడి వెంకటస్వామి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీడి వెంకటస్వామి మాట్లాడుతూ తనిఖీల లో ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో ఉపాధి కూలీలకు తాగునీటి, షెడ్, అత్యవసర చికిత్స కిట్ లు లేకపోవడాన్ని గుర్తించి సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఏపీడి వెంకటస్వామి మందలించారు. వెంటనే పని ప్రదేశంలో షెడ్ ఏర్పాటు చేయాలని కూలీలకు తాగునీటి అవసరాలకు అవసరమైన తాగునీరు ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. నిబంధనల ప్రకారం వసతులు ఏర్పాటు చేసి పని ప్రదేశం ఫోటోలు పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.





## 250 మంది దంపతులతో ఆకు పూజలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 31)

మార్కాపురం మండలం చింతగుంటలో వెలసియున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం 250 మంది దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి ఆకు పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ 1న హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు అనంతరం స్వామివారికి ఆకులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా హాజరయ్యారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

హింసాత్మక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్ట్‌లు, అవాస్తవ సమాచారాన్ని షేర్ చేయరాదు

ప్రజలందరూ సంయమనం పాటిస్తూ

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలి

జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 31)

కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న జరగనున్న నేపథ్యంలో 1 ఏఎస్పీ, నలుగురు డీఎస్పీలు, సిఎపిఎఫ్, టిఎన్ఎస్‌ఎపి, ఎపిఎస్‌పి అసిస్టెంట్ కమాండెంట్స్, పోలీస్ బలగాలతో రైజ్ కళాశాల వద్ద పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ జరిగే రైజ్ కళాశాల ముందు రోడ్డును స్టైరైల్ జోన్‌గా ఉంచుటకు పెల్లూరు, వల్లూరు గ్రామాల సమీపంలో ఎన్‌హెచ్ 16 పై ట్రాఫిక్ మళ్లింపు పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్లు తప్పనిసరిగా జిల్లా కలెక్టర్, ఆర్‌ఓ జారీ చేసిన కలర్ కోడ్ ఐడీ కార్డులను ధరించాలన్నారు. వారి గుర్తింపును తనిఖీ చేసిన తర్వాత మాత్రమే లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల కోసం వల్లూరమ్మ దాబా సెంటర్, అభ్యర్థులకు రైజ్ కాలేజ్ నార్త్ కార్నర్, అభ్యర్థుల రెండవ పార్కింగ్ కోసం రైజ్ కాలేజ్ సౌత్ కార్నర్, ఎన్నికల పరిశీలకులు, అధికారుల కోసం రైజ్ కళాశాల ఎదురుగా, చీఫ్ కౌంటింగ్ ఏజెంట్లు, మీడియా కోసం పేస్ కళాశాల, ఏజెంట్లు కోసం రాంబాబు వెంచర్, కౌంటింగ్ ఏజెంట్ల కోసం హెచ్‌పి పెట్రోల్ బంక్ స్థలాలు, పోలీసులకు మదరసాలో తగినంత పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సీఏపీఎఫ్, యాక్సెస్ కంట్రోల్, ప్రధాన గేట్ల తనిఖీ, బందోబస్తుతో నాలుగు అంచెల భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున కౌంటింగ్ కేంద్రాల వద్ద జనం గుంపులుగా ఉండకూడదన్నారు. ఆ ప్రాంతాన్ని "రెడ్ జోన్"గా గుర్తించినందున కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎవరూ డ్రోన్‌లను ఎగురవేయకూడదన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని నో స్మోకింగ్, నో ఆల్కహాల్ జోన్‌గా ప్రకటించడంతో ప్రాంగణంలోకి ప్రవేశించే వారికి



ర్యాండమ్‌గా బ్రీత్ ఎనలైజర్ పరీక్ష నిర్వహిస్తారని చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మీడియా, కమ్యూనికేషన్ గదిని కూడా ఏర్పాటు చేశారు. అక్కడ ఎల్ అండ్ ఓ సమస్యల సమయంలో, అగ్నిమాపక వినియోగం కోసం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌లు ప్రత్యేక పోలీసు అధికారులతో ఉంటారన్నారు. ఆర్‌ఓ ఆదేశాలతో అనుచిత ఏజెంట్లను పికప్ చేయడానికి లిఫ్టింగ్ పార్టీ ఏర్పాటు చేయబడింది.

**జిల్లా వ్యాప్తంగా పోలీస్ బందోబస్తు**

కౌటింగ్ దృష్ట్యా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలోని 156 పలు గ్రామాలలో పికెట్స్, మొబైల్ పార్టీలు, క్యూఆర్‌టి, స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, పట్టణాలకు ప్రత్యేక బందోబస్తు సిద్ధం చేసి పలు ప్రాంతాలు స్టైరైల్ జోన్, బారికేడ్స్, బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని 4 ప్రధాన పట్టణాల్లో 18 రాజకీయ పార్టీల నేతల నివాసాలతో పాటు 16 పార్టీ కార్యాలయాల వద్ద భద్రతను మరింత పెంచడం జరిగింది. తాజా భద్రతా సమీక్ష అనంతరం జూన్ 1వ తేదీ నుంచి 8 మంది అభ్యర్థులకు 1o2 సాయుధ ఎస్కార్ట్‌ను మరియు 10 మంది అభ్యర్థులకు 1o1 షాడో పార్టీలను కూడా కేటాయించడం జరుగుతుంది. ఒంగోలు, మార్కాపురం, వై.పాలెం దర్శి, కౌంటింగ్ కేంద్రాల వంటి వ్యూహాత్మక ప్రదేశాలలో అల్లర్లు లేదా మాబ్ హింసాత్మక కార్యకలాపాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించేందుకు బాష్పవాయువు, రబ్బరు బుల్లెట్లు, రైఫిల్స్‌తో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**ఎన్నికల తర్వాత జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు నివారణ చర్యలు**

144 ప్రదేశాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ను నిర్వహించి, వాహనాల రికార్డులను పరిశీలించి సరైన పత్రాలు లేని 2000 పైగా వాహనాలు సీజ్ చేసారు. 766 గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లోని పెద్దలు, నాయకులతో 257 శాంతి కమిటీ మీటింగ్లు ఏర్పాటు చేసి కౌంటింగ్ సమయంలో గొడవలు, అల్లర్లు జరిగితే వాటి మీద జరిగే పరిణామాలు, చర్యలు గురించి ప్రజలకు వివరించారు. శాంతి భద్రతలు, నేరాలు దృష్ట్యా 29,048 మందిని బైండోవర్ చేసామన్నారు. పలు పోలీస్ స్టేషన్ పరిధిలో బైండోవర్ ఉల్లంఘించిన 55 మందిపై తదుపరి చట్టపరమైన చర్యలకై సంబంధిత మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారికి ప్రతిపాదనలు పంపించడం జరిగింధి. పలు నేరాలకు పాల్పడ్డ, శాంతి భద్రలకు విఘాతం కలిగించిన 265 మందిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగింది. బహిరంగ ప్రదేశాలలో మద్యం త్రాగుతున్న వారిపై 419 కేసులు నమోదు చేశారు. అనుమతి లేని బాణాసంచా దుకాణాలపై 7 కేసులు నమోదు చేశారు.భద్రత దృష్ట్యా పలు గ్రామాలు, రాయకీయ నాయకులు ఇళ్లల్లో , పార్టీ ఆఫీసుల్లో 185 సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయడం జరిగింది. జిల్లాలో ఏవైనా అవాంఛనీయ హింసాత్మక సంఘటనలు తలెత్తిన సందర్భాల్లో శాంతిభద్రతలను పరిరక్షించటమే లక్ష్యంగా అన్ని సబ్-డివిజన్ల పరిధిలో 6 "మాబ్ ఆపరేషన్"మాక్ డ్రిల్స్ నిర్వహించారు. సంఘ విద్రోహ శక్తులు అరికట్టేలా జిల్లావ్యాప్తంగా అన్నీలాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నామని, ప్రజలు ప్రధాన కేంద్రాలు, రోడ్ల వద్ద పెద్దఎత్తున గుమికూడకుండా ఉండాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో పుకార్లు, మార్ఫింగ్ వీడియోలు, రెచ్చగొట్టే పోస్ట్‌లు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని ప్రజలను అభ్యర్థించారు. ప్రజలు సోషల్ మీడియాలో పుకార్లు, మార్ఫింగ్ వీడియోలు, రెచ్చగొట్టే పోస్ట్‌లు మరియు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయరాదన్నారు. భద్రత పరంగా ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలందరూ సంయమనం పాటిస్తూ , శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. రాజకీయ అభ్యర్థులు ఎటువంటి పర్మిషన్ తీసుకోకుండా విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. పార్టీ నాయకులు తమ మద్దతుదారులను బాణాసంచా కాల్చడం లేదా వేడుక రంగులు (గులాల్) ప్రదర్శించడం వంటి కార్యక్రమాలలో పాల్గొనకుండా చూసుకోవాలని, అభ్యర్థులు తమ పార్టీ నాయకులు, మద్దతుదారులు, క్యాడర్‌ను కౌంటింగ్ రోజు ఎలాంటి హింసాత్మక, నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడకుండా నిరోధించడానికి వీడియో సందేశం ద్వారా విజ్ఞప్తి చేయాలని సూచించారు. కౌంటింగ్ సందర్భంగా కానీ, కౌంటింగ్ అనంతరం కానీ ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగించినా, నేరాలకు పాల్పడినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు సంయమనం పాటించండి

### ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 31)
మాచర్ల నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ప్రజల తీర్పు ఎన్డీఏ కూటమి వైపే ఉందని అధికార వైసీపీ ఎన్ని కుయుక్తులు కుట్రలు పన్నినా, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు. ఓటమిని ముందే గ్రహించిన వైసీపీ అగ్రనేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు ప్రకటనలు చేస్తున్నారని, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. మన నినాదం పలనాడు ప్రాంత అభివృద్ధి అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పల్నాడు ప్రాంతంలో శాంతి కుసుమాలు విరిసేందుకు ప్రతి ఒక్కరు ఐక్యమత్యంగా కృషి చేయాలన్నారు.

# ఈ నెల 3వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 31)
సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు శాంతియతంగా, ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లావ్యాప్తంగా ఈ నెల 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 6వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 4వ తేదీ ఓట్ల లెక్కింపు రోజు, లెక్కింపుకు ముందు రోజు, లెక్కింపు తర్వాత రెండురోజుల పాటు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఐదుగురి కంటే ఎక్కువమంది గుమికూడడం, చట్ట విరుద్ధమైన సమావేశాలు, బహిరంగ సమావేశాలు నిర్వహించకూడదన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 31)
సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్టు చేస్తే గ్రూప్ అడ్మిన్ దే పూర్తి భాద్యత అని జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడారు. సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో ఎగ్జిట్ పోల్స్ తరువాత ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదని తెలిపారు. ఎవరైనా అటువంటి సందేశాలు, ఫోటోలు పంపితే గ్రూప్ అడ్మిన్స్ దే పూర్తి భాద్యత అని స్పష్టం చేశారు. అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# నేడే ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు



### ఫకీర్ పాలెం గ్రామంలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడి
### సొంత నిధులతో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వైనం
### ఉల్లపాలెం సర్పంచ్ పాకనాటి అనసూయమ్మ కుమారుడు పాకనాటి సుబ్బారెడ్డి
### ప్రతి ఒక్కరూ ఆహ్వానితుల

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, మే 31)
సింగరాయకొండ మండలం సోమరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పకీర్ పాలెం గ్రామంలో ఓవీ రోడ్డుకి దక్షిణం భాగంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడు అయిన పాకనాటి సుబ్బారెడ్డి తన కుటుంబ సభ్యుల కోరిక మేరకు 2017వ సంవత్సరంలో పకీర్ పాలెం గ్రామంలో ఆరు లక్షల రూపాయల సొంత నిధులతో ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఆంజనేయస్వామి మీద ఉన్న భక్తితో అన్నదాన కార్యక్రమం ప్రతి సంవత్సరం స్వామివారి విగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంతంలో ప్రజలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబం పట్ల ఆంజనేయ స్వామి భక్తులు, ప్రజలు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేసిన సందర్భంగా ఓవీ రోడ్డు మీద నిత్యం వెళ్లే వాహనాల డ్రైవర్లు ప్రజలు పాదచారులు అధిక సంఖ్యలో ఈ రోడ్డుమీద వందలాది వాహనాలు వేలాది మంది ప్రజలు రాకపోకల నిత్యం కొనసాగిస్తుంటారు. శనివారం ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఈ ప్రాంతానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు. అదేవిధంగా ప్రతి ఏడాది ఇదే రోజున స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా భక్తులు ప్రజలు తండోపతండాలుగా ఈ ప్రాంతానికి వచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందుకుని వారి మొక్కులు తీర్చుకొని కోరిన కోరికలు తీర్చేరటువంటి ఆంజనేయస్వామి విగ్రహం ముందుకు వచ్చి భక్తులు వారి వారి కోరికలు తీర్చుకుంటారు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల పరిసర ప్రాంతాల ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు కూడా స్వామివారి ఆశీర్వాదాలు తప్పనిసరిగా తీసుకుంటారు. ఏది ఏమేనా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేయడం

ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడిందని భక్తుల నమ్మకం. పాకనాటి సుబ్బారెడ్డి తన కుటుంబ సభ్యులు సొంత నిధులతో అనగా ఆరు లక్షల రూపాయలకు పైగానే నిధులు విచ్చించి స్వయంగా వారు దగ్గరుండి ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పకీర్ పాలెం గ్రామంలో రాముల వారి గుడి ప్రక్కన ఏర్పాటు చేయడం యావత్తు ప్రజానీకం వారి కుటుంబం పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు . ఆంజనేయ స్వామి జయంతి శనివారం నాడు హనుమాన్ జయంతి కార్యక్రమం రావడం పట్ల పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు కుటుంబం సతీ సమీపముగా వచ్చి స్వామివారి సన్నిధానంలో వారు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరు ఆహ్వానితులేనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# టోల్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

### ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్
### జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 31)
జూన్ 1 నుంచి అమలయ్యే టోల్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 11.90 కోట్ల రూపాయలు భారం ప్రజల మీద పడనుంది. కేంద్ర ప్రభుత్వం జూన్ 1 నుంచి టోల్ ప్లాజాల టోల్ ఛార్జీలు 5% నుంచి 7% వరకు పెంచాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం 18వ లోక్‌సభ ఎన్నికలకు ముందే నిర్ణయం జరిగింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనే ఉద్దేశంతో ఎన్నికల అనంతరం టోల్ ఛార్జీలు పెంచాలని నిర్ణయం తీసుకోవడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాన్ని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలో రాష్ట్రంలో మొత్తం 72 టోల్ ప్లాజాలు ఉన్నాయి. ఈ టోల్ ప్లాజాలు ఒక్కొక్క టోల్ ప్లాజా ఎన్ని వాహనాలు రోజుల్లో తిరుగుతాయని లెక్కించి ఆ పరిధిలో ఎంత అప్పు ఉందో చూసి దాని ప్రకారం వసూలు చేస్తారు. వసూలైన తర్వాత కూడా టోల్ ప్లాజాలను కొనసాగించడం అనేది దుర్మార్గమైన విషయమన్నారు. వెంటనే అలాంటి టోల్ ప్లాజాల్ని మూసివేయాలని చెప్పి డిమాండ్ చేస్తామన్నారు. అలాగే నేషనల్ ద్వారా 26 వేలకు కిలోమీటర్లు ప్రైవేట్ వాళ్లకి రోడ్లు అప్పజెప్పడం జరిగింది ప్రైవేట్ వారికి రోడ్లు అప్పగించడం వలన టోల్ ప్లాజాలు 20 కిలోమీటర్ల కి 30 కిలోమీటర్ల కి వచ్చే అవకాశం ఉందని చెప్పి చెప్తా ఉన్నారు. ఇది కనుక జరిగితే ఇంకా ప్రజల మీద ఈ భారం ఎక్కువ పడే అవకాశం ఉంది. దాన్ని ఒక సమస్య చేసుకోవాలని చెప్పి డిమాండ్ చేస్తా ఉన్నామన్నారు. అలాగే ఈ నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా 26 వేల కిలోమీటర్లు ప్రైవేటు వరకు అప్పజెప్పిన తర్వాత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారికి నియంత్రణ తగ్గుతుంది. ప్రస్తుతం టూవీలర్,త్రీ వీలర్‌కు చార్జీలు లేవు. నేషనల్ మాన్ టైజేషన్ పైప్ లైన్ అమలు జరిగితే ప్రతి వాహనానికి చార్జీ వేసే అవకాశం ఉంది. ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్ మెంట్ సెస్ వసూలు చేస్తూ టోల్ వసూలు చేయడం దుర్మార్గమన్నారు. 1997లో కిలోమీటర్లకు 1.50రూ వసూలు చేస్తే ప్రస్తుతం రూ.8 వసూలు చేయటం సరికాదన్నారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని శ్రీనివాసులు తెలిపారు. మీడియా సమావేశంలో రవాణా రంగం నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పిల్లలకు నీతి కథలు చెప్పాలి

### కథలు చెప్పి అలరించిన రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ ఇస్మాయిల్, డాక్టర్ జి.రవికుమార్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 31)
ఒంగోలు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో శుక్రవారం రిటైర్డ్ డిప్యూటీ తహల్దార్ ఇస్మాయిల్ , డాక్టర్ జి.రవికుమార్ విద్యార్థులకు నీతికథలు, పొడుపు కథలు చెప్పి అలరించారు. కథలు చిన్నారుల నడవడికపై, చదువుపై ప్రభావం చూపుతాయని, ఆలోచన శక్తిని పెంపొందించడమే గాక, మెదడు చురుకుగా పనిచేయడానికి ఉపయోగపడతాయన్నారు. అందుకే తల్లిదండ్రులు ఖాళీ సమయాల్లో మీ పిల్లలకు నీతి కథలు ,మంచి సామెతలు చెప్పాలని కోరారు. ప్రతి విద్యార్థి ఈరోజు ఒక కథ నేర్చుకుని మిగతా విద్యార్థులకు చెప్పారు. భరతనాట్యంలో 18 వరల్డ్ రికార్డులు సాధించి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన ఎనిమిదో తరగతి విద్యార్థిని సింగంశెట్టి హేమ సాయి చిత్రలేఖనంలో వరల్డ్ రికార్డు సాధించిన సింగంశెట్టి విగ్నేష్‌లు ఈరోజు సమ్మర్ క్యాంపుకు విచ్చేసి విద్యార్థులతో ముచ్చటించారు. చదువుతోపాటు కలలు, ఆటలు, చిత్రలేఖనం లాంటి వాటినీ కూడా నేర్చుకోవడం ప్రతి విద్యార్థికి అవసరమని, అన్నిటికీ పట్టుదల ముఖ్యమని అన్నారు. వారి అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులందరూ కథలు సామెతల తోటి ఈరోజు క్యాంపు కొనసాగింది. పీఎన్ఎం నగర కార్యదర్శి ఇంద్రజ్యోతి పాటలు పాడించారు. రేపటితో ఈ క్యాంపు ముగిస్తున్నది. తల్లిదండ్రులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు, ఎనిమిది రోజులు పాటు నేర్చుకున్న వాటిని ప్రదర్శన చేస్తారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ తెలిపారు.

# ఓట్ల లెక్కింపు సమయంలో హింసాత్మక చర్యలకు పాల్పడరాదు

## జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 31)

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు శాంతి యుతంగా, ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా జూన్ నెల 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 5వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 4వ తేదీ ఓట్ల లెక్కింపు రోజు, లెక్కింపుకు ముందు రోజు, లెక్కింపు తర్వాత రోజు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నలుగురు లేదా అంతకంటే కంటే ఎక్కువమంది గుమికూడడం, బహిరంగ సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం గాని, బాణసంచా పేల్చడం లేదా కాల్చడం లేదా రవాణా చేయడం గానీ చేయరాదన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.







# పిల్లలను పొగాకు నుంచి కాపాడుకోవాలి

## గుడ్ హెల్ప్ చైర్మన్ ప్రవీణ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 31)

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్‌లో పొగాకు నుంచి పిల్లలను రక్షించడం అనే నినాదంతో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 'ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988వ సంవత్సరం నుంచి పొగాకు వ్యతిరేక దినోత్సవం' ను నిర్వహించినట్టు తెలిపారు. ఈ ఏడాది పొగాకు నుంచి పిల్లలను రక్షించడం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ప్రపంచంలో పొగాకు ఉత్పత్తుల వినియోగదారులు రోజురోజుకూ పెరుగు తున్నారనీ దీంతో అనారోగ్యానికి గురికావడమే కాకుండా ప్రతి ఏడాది కొన్ని లక్షల మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్ట నివారణ కోసమే ప్రజల్లో అవగాహన కల్పించి, పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించడమే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చుట్ట, బీడీ, సిగరెట్లు, కాల్చే వారికే కాకుండా ఆ పొగను పీల్చే వారికి కూడ ఊపిరితిత్తులు, గొంతు క్యాన్సర్, గుండెపోటు, రక్తపోటు, మధుమేహం, కంటి చూపు మందగించడం లాంటి 21 వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని నివేదికలు తెలియజేస్తున్నాయని అవగాహన కలిగించారు. పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ మానవులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ముఖ్యంగా యువత అధికంగా ఉన్న మన దేశంలో పొగాకు,పొగాకు ఉత్పత్తులకు,మద్యానికి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో నడుస్తూ విలువలతో కూడిన జీవన విధానాన్ని సాగిస్తున్నప్పుడే మన దేశం సంపూర్ణ ఆరోగ్య దేశంగా అభివృద్ధి చెందుతోందన్నారు.ప్రజలు కూడా తమ ఆరోగ్య హక్కు కాపాడుకోవడానికి, ఆరోగ్యకరమైన జీవనం కోసం, భవిష్యత్తు తరాలను పొగాకు బారి నుంచి కాపాడే దిశలో ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# చందన అలంకారంలో వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 31)

హనుమాన్ జన్మ ఉత్సవాలలో భాగంగా స్థానిక కేశవ స్వామి పేట వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మే 28 మొదలు జూన్ 1 వరకు పంచాహ్నికదీక్షతో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా జరుగుచున్నాయి. హనుమాన్ జన్మోత్సవ కార్యక్రమాల్లో నాలుగవ రోజు ఉదయం ఆలయ అర్చకులు ఉప్పులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారు చందన అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అకాడమీ వారు రామాంజనేయ యుద్ధఘట్టం నాటకమును ప్రదర్శించారు. పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చిన భక్తులు నాటక ప్రదర్శనను ఆద్యంతం తిలకించారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యం

## జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 31)

జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి "పోలీస్ వెల్ఫేర్ డే" జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ నిర్వహించారు. అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బంది సంక్షేమానికి నిత్యం కృషి చేస్తామన్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. డీపీవో పరిపాలన విభాగ అధికారులకు ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. గ్రేడ్ ఇంక్రిమెంట్, బదిలీలు, సస్పెండ్ నుంచి రిలీవ్, సర్వీసు సంబంధిత సమస్యలు, డిప్యుటేషన్, భద్రత, ఆరోగ్య భద్రత, హౌసింగ్ లోను, అనారోగ్యం కారణంగా బదలాయింపు సంబంధిత అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు అర్జీలు స్వీకరణ చేపట్టినట్లు తెలిపారు. సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి, అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే పరిష్కారం నిమిత్తం, తగిన సూచనలు చేసి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.

# జార్జి ఆశయాలే లక్ష్యంగా జార్జి విద్యాసంస్థలు

**ఘనంగా జార్జి 92 వ జయంతి వేడుకలు**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 31)

వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో సాంకేతిక విద్యను పేద విద్యార్థులకు అందించాలన్న సామాజిక సేవా దృక్పథంతో నాడు డాక్టర్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించడం జరిగిందని, ఆ లక్ష్యసాధన ధ్యేయంగా జార్జి విద్యాసంస్థలు ముందుకు వెళ్తున్నాయని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. జార్జి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామెల్ జార్జి 92వ జయంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సురేష్ జార్జి స్మృతి వనంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలోనే మొట్టమొదటగా ఇంజనీరింగ్ కళాశాలలో మా తండ్రి గారైన జార్జి మార్కాపురంలో స్థాపించడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో సాంకేతిక విద్యను ప్రతి పేద విద్యార్థికి అందించాలన్న ధ్యేయంతో 1997లో కళాశాలను స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు. రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడంతోపాటు వారికి మంచి క్రమశిక్షణ, నైతిక విలువలతో పాటు వివిధ రంగాలలో శిక్షణ ను అందిస్తూ ఉత్తమ విద్యార్థులుగా తమ సంస్థ తీర్చిదిద్దుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రాజబాబు డిన్ ఎం. మస్తానయ్య, ఈశ్వరయ్య డానియల్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని సన్మానించిన ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 31)


పోలీసుశాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ టిసి కృష్ణయ్య, కనిగిరి పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ షేక్ చాంద్ బాషా, రిజర్వ్ ఆర్మ్డ్ విధులు నిర్వహిస్తున్న ఏ ఆర్ ఎస్ఐ యన్ రాఘవరావు, ఏ ఆర్ హెచ్‌సి గంగాధర్‌రావులను శుక్రవారం ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పోలీస్ ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఎ ఓ సులోచన, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఎలక్షన్ సెల్ సీఐ సూర్యనారాయణ, పిసిఆర్ సీఐ వెంకటేశ్వరరావు,ఆరై రమేష్ కృష్ణ, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# పరగడపున గోరువెచ్చని నీరు తాగితే ఈ సమస్యలన్నీ దూరం..







ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఓ గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే చాలా మంచిది. దీని వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి.అయితే, కేవలం నీరు తాగడమే కాదు, తాగే నీటి ఉష్ణోగ్రత కూడా చాలా ముఖ్యం. ఆయుర్వేదం ప్రకారం, ప్రతిరోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగితే ఏయే లాభాలున్నాయో తెలుసుకోండి.

**కండరాల నొప్పులు..**గోరువెచ్చని నీరు తాగితే మన పొట్టకి సంబంధించిన కండరాల నొప్పులు దూరమవుతాయి. ఎందుకంటే, గోరువెచ్చని నీరు వల్ల మన శరీరంలోని అన్ని భాగాలకు చేరే రక్తనాళాల్లో రక్తప్రసరణ బాగా జరుగుతుంది.

కుండలో నీరు ఎలా తాగితే మంచిది..

**మలబద్ధకం దూరం..**గోరువెచ్చని నీరు తాగితే శరీరంలోని ట్యాక్సిన్స్ దూరమై ఉబ్బరం, కడుపునొప్పి, అసౌకర్యం వంటి కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయి. గోరువెచ్చని నీరు ప్రేగు కదలికల్ని కంట్రోల్ చేసి, మలబద్ధకం సమస్యని దూరం చేస్తుంది.

**జీర్ణ సమస్యలు దూరం..**గోరువెచ్చని నీరు తాగితే శరీరంలోని అవసరమైన ట్యాక్సిన్స్ దూరమవుతాయి. దీని వల్ల జీర్ణవ్యవస్థకి మంచిది. మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. మీకు మలబద్ధకం, అసిడిటీ, దగ్గు వంటి సమస్యలు ఉంటే గోరువెచ్చని నీరు తాగితే ఆ సమస్యలు దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు.

**బరువు కంట్రోల్..**ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగితే శరీర బరువు కంట్రోల్ అవుతుంది. ఆరోగ్య నిపుణులు చెబుతున్నట్లుగా, గోరువెచ్చని నీరు మన శరీర ఉష్ణోగ్రతని పెంచుతుంది. దీంతో మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో, మన బాడీలోని అదనపు కేలరీలు కరుగుతాయి. కిడ్నీలు కూడా చక్కగా పనిచేస్తాయి.

**చర్మ ఆరోగ్యం..**గోరువెచ్చని నీరు తాగితే ట్యాక్సిన్స్ దూరవుతాయి. ప్రేగు కదలికలు మెరుగవుతాయి. దీంతో మన చర్మం క్లీన్ అవుతుంది. వృద్ధాప్య లక్షణాలకి దూరమయ్యే ట్యాక్సిన్స్ దూరమై చర్మం మెరుస్తుంది.



# పాలలో నెయ్యి కలిపి తాగితే ఈ లాభాలు మీ సొంతం..



నెయ్యిలోని బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకి చాలా మంచిది. దీంతో పాటు మంచి బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. ఇక పాలలో నెయ్యిని కలిపి తాగితే జీర్ణ సమస్యలు దూరమవుతాయి. అంతేకాకుండా ఈ రెండింటిని కలిపి తాగితే ఇంకెన్ని లాభాలున్నాయో తెలుసుకోండి.

**జీవక్రియ..**నెయ్యి మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్‌కి మూలం. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేసి శక్తిగా మారుస్తుంది. దీంతో ఈ రెండింటిని కలిపి తాగితే జీవక్రియ పెరుగుతుంది.

నెయ్యి తింటే బరువు పెరుగుతారా..

**శరీర ఉష్ణోగ్రత..**నెయ్యి కలిపిన పాలు తాగితే శక్తి పెరుగుతుంది. ఇది శరీరాన్ని కాంతివంతంగా, అందంగా మారుస్తుంది. యవ్వనంగా ఉండేలా చేస్తుంది. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇది చాలా హెల్ప్ చేస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులోని ముఖ్య పోషాలు చర్మానికి తగిన పోషణని అందిస్తాయి. చర్మపు చికాకులని తగ్గిస్తాయి. ఛాయని మెరుగ్గా చేస్తాయి.



**మంచి నిద్ర..**పడుకునే ముందు గోరువెచ్చని పాలు, నెయ్యితో లిపి తాగితే నిద్ర బాగా పడుతుంది. పాలలో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది రెస్ట్ తీసుకునేలా చేస్తుంది. దీంతో నిద్రపోతారు.

**శరీర బరువు..**రోజూ మన ఆహారంలో నెయ్యిని మితంగా చేర్చుకోవడం వల్ల బరువు తగ్గుతుంది. నెయ్యి తీసుకోవడం వల్ల కేలరీలు తీసుకోవడం తగ్గుతుంది. దీంతో బరువు తగ్గుతారు.

**మెరిసే చర్మానికి..**దీనిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మాత్రమే కాదు. అందానికి కూడా లాభాలున్నాయి. గోరువెచ్చని పాలలో నెయ్యి కలిపి తాగితే చర్మం మెరుగ్గా మారుతుంది. నెయ్యిలో ఎ, డి, ఇ, కె వంటి కరిగే విటమిన్స్ ఉన్నాయి. ఇవి చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది.

**కీళ్ళనొప్పులు..**నెయ్యిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్స్ వంటి శోథ నిరోధక సమ్మేళనాలు ఉన్నాయి. పాలలో నెయ్యిని కలిపి తాగితే మంట తగ్గుతుంది. కీళ్ళనొప్పులు తగ్గుతాయి.

**ఒత్తిడి దూరం..**ఈ పాలని తాగితే మరో ముఖ్య ప్రయోజనం ఏంటంటే మానసిక ఒత్తిడి తగ్గడం. మీ మనసుని ప్రశాంతంగా ఉంచేందుకు, ఆందోళనని దూరం చేయడానికి హెల్ప్ చేస్తుంది.

# రాగులని మొలకల్లా చేసుకుని తింటే ఈ బెనిఫిట్స్ మీ సొంతం..



రాగులని ఫింగర్ మిల్లెట్స్ అని కూడా ఉన్నారు. ఇందులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మిల్లెట్స్ని తీసుకుంటే రక్తంలో చక్కెరస్థాయిలు తగ్గించడం నుంచి బరువు తగ్గడం, గుండె ఆరోగ్యం వరకూ చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. రాగులని మొలకెత్తించి తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. ముఖ్యంగా, ఎముకలు, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌లో కూడా హెల్ప్ చేస్తాయి. మొలకెత్తిన రాగులని తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఎవరైనా మిల్లెట్స్‌ని ఆహారంగా తీసుకుంటే వారికి పోషకాలు లభిస్తాయి.

**మిల్లెట్స్‌లోని పోషకాలు..**మిల్లెట్స్‌లో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్, కాల్షియం, కార్బోహైడ్రేట్స్, విటమిన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా ఎండాకాలంలో రాగులు తినడం మంచిది. వీ టి లో ని శీతలీకరణ గుణం వేసవి తాపాన్ని చల్లబరుస్తుంది. అలాగే ఇది షుగర్ ఉన్నవారికి బెస్ట్ ఫుడ్. దీని వల్ల రక్తంలో చక్కెరని కంట్రోల్ చేయడం సాధ్యమవుతుంది.



**బ్లడ్ షుగర్ లెవల్స్..**షుగర్ ఉన్నవారికి రాగుల మొలకలు ఓ వరమనం చెప్పొచ్చు. ఇందులో పాలిఫెనాల్స్, డైటరీ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. కాబట్టి, ఇది షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేయడంలో మరింత ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. రాగుల్లోని పీచు రక్తంలో చక్కెర శోషణని నెమ్మదిస్తుంది. దీంతో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. కాబట్టి, కచ్చితంగా షుగర్ ఉన్నవారు రాగి మొలకల్ని తింటే షుగర్ కంట్రోల్ అవుతుంది.

**బరువు తగ్గడం..**మొలకెత్తిన రాగుల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది వెయిట్‌లాస్‌కి మేలు చేస్తుంది. ఈ మొలకలు తీసుకోవడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీంతో కేలరీలని తగ్గిస్తాం. అతిగా తినరు. దీంతో బరువు తగ్గుతారు. పోషకాలు కూడా శరీరానికి అందుతాయి.

**రక్తహీనత దూరం..**మొలకెత్తిన రాగుల్ని తీసుకుంటే రక్తహీనత సమస్య దూరమవుతుంది. రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సాయపడుతుంది. మిల్లెట్స్‌ని ఆహారంలో చేర్చుకోవచ్చు. రక్త ప్రసరణ పెరుగుతుంది. దీంతో పాటు ఐరెన్ లెవల్స్ పెరిగి రక్తహీనత దూరమవుతుంది. ఇది మీ బాడీని హెల్దీగా, శక్తివంతంగా చేస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గడం..**

హై కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేయడంలో స్ప్రౌటెడ్ మిల్లెట్స్ చాలా బాగా పనిచేస్తాయి. రెగ్యులర్‌గా రాగుల మొలకల్ని తీసుకుంటే కొలెస్ట్రాల్ కంట్రోల్ అవుతుంది. ఎందుకంటే, ఇందులో అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి లివర్ ఫ్యాట్‌ని తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. అమైనో యాసిడ్స్ కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడంలో సాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.


**జీర్ణక్రియకి మేలు..**ఎండాకాలంలో జీర్ణవ్యవస్థ మందగించి గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. వేయించిన ఆహార పదార్థాలు, హెవీ ఫుడ్ తీసుకున్న తర్వాత గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి సమస్యలొస్తాయి. దీనికోసం మీరు బ్రేక్‌ఫాస్ట్‌లో మొలకెత్తిన మిల్లెట్స్ తీసుకుంటే జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది. దీని వల్ల జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. రాగి మొలకల్లో ఎక్కువ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇది జీర్ణక్రియని ప్రోత్సహించి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది.

**ఎలా వాడొచ్చు..**మీ డైట్‌లో మొలకెత్తిన రాగులని వాడడం చాలా ఈజీ. దీనిని సలాడ్స్, స్మూతీల్లా చేసుకోవచ్చు. బ్రేక్‌పాస్ట్‌లో యాడ్ చేయొచ్చు.

**గంజి..**ఈ మొలకల్ని మీరు నీరు, పాలతో ఉడికించి పంచదార, చిటికెడు ఉప్పు కలిపి తీసుకోవచ్చు. మీకు ఇష్టమైతే పండ్లు, డ్రై ఫ్రూట్స్ యాడ్ చేయొచ్చు.

**మిల్లెట్స్ స్మూతీ..**

# 30 నుంచి 40 ఏళ్ళ మహిళలు కచ్చితంగా ఈ టెస్టులు చేయించుకోవాలి..



ఎంత ఆరోగ్యంగా ఉన్నా రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవడం ముఖ్యం. వీటి కారణంగా ఫ్యూచర్‌లో ఎలాంటి సమస్యలు రాకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఉదాహారణకి.. మీకు బీపి ఉందో లేదో తెలుసుకోవడానికి రెగ్యులర్‌గా చెకప్ చేసుకోవాలి. దీని వల్ల షుగల్ లెవల్స్ పెరగడం, కొలెస్ట్రాల్ పెరగడం వంటి సమస్యల్ని మొదట్లోనే గుర్తించొచ్చు. ఇవి ఎలాంటి లక్షణాలను కనిపించవు. అయితే, సాధారణ రక్త పరీక్ష ద్వారా దీనిని గుర్తించొచ్చు. ముఖ్యంగా ఆడవారు కొన్ని టెస్టులు చేయించుకోవాలి.

**కొలొరెక్టల్ క్యాన్సర్..**40 ఏళ్ళ తర్వాత, కొలొరెక్టల్ క్యాన్సర్‌ని తగ్గించడానికి రెగ్యులర్‌గా చెకప్ చేయించుకోవాలి. ఇందులో సిగ్మోయిడోస్కోపీ, కోలనోస్కోపీ టెస్టులు ఉంటాయి. మీకు 40 ఏళ్ళలోపు ఉంటే స్క్రీనింగ్ గురించి మీ ప్రొవైడర్‌తో మాట్లాడండి. మీకు ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి, పాలిప్స్ చరిత్ర వంటి ప్రమాద కారకాలు ఉంటే స్క్రీనింగ్ చేయించుకోవాలి.

పీరియడ్స్ పోస్ట్‌పోన్ చేసే మందులు వాడొచ్చా..

**బీపి, కొలెస్ట్రాల్ టెస్ట్..**గుండె ఆరోగ్యంగా ఉందో లేదో తెలుసుకోవడానికి బీపి, కొలెస్ట్రాల్ టెస్టులు చేయించుకోవాలి. ఎందుకంటే వయసు పెరిగే కొద్దీ గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఈ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించేందుకు కొలెస్ట్రాల్ టెస్టు చేయాలి.




**బోన్ డెన్సిటీ టెస్ట్..**దీనినే ఎముక సాంద్రత స్కాన్, స్కాన్ అని కూడా చెబుతారు. ఇది ఎముకలలోని కాల్షియం, ఇతర ఖనిజాల గురించి తెలుసుకునే ఎక్స్‌రే టెస్ట్. దీని ద్వారా ఎముకల బలం, మందాన్ని తెలుసుకోవడానికి సాయపడుతుంది. వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో బలం తగ్గుతుంది. 30 నుంచి 40 ఏళ్ళలోపు ఆడవారు బోన్ డెన్సిటీ టెస్ట్ చేయించుకోవాలి. దీని వల్ల బోలు ఎముకల సమస్య ప్రమాదం తగ్గుతుంది.

**డయాబెటీస్ టెస్ట్..**డయాబెటీస్ స్క్రీనింగ్ ముఖ్యం. ఎందుకంటే, అధికబరువు, షుగర్ వచ్చే ప్రమాదం వయసుతో పాటు పెరుగుతుంది. మీకు డయాబెటిస్‌కి ప్రమాద కారకాలు లేకుంటే మీరు 35 ఏళ్ళ వయసులో డయాబెటీస్ టెస్ట్ చేయించుకోవాలి. ఆ తర్వాత 3 సంవత్సరాలకి చేయించుకోవాలి. మీకు డయాబెటిస్‌కి పఇతర ప్రమాద కారకాలు ఉంటే స్క్రీనింగ్ ముందుగానే చేసుకోవాలి. అధికబరువు ఉంటే, అధిక రక్తపోటు, ప్రీడయాబెటీస్, గుండె జబ్బుల చరిత్ర ఉంటుంది. మీరు ప్రెగ్నెంట్ కావాలనుకుంటే అధికబరువు, హైబీపి, ఇతర ప్రమాద కారకాలు ఉన్నట్లైతే డయాబెటిస్ స్క్రీనింగ్ ముందుగానే చెక్ చేయాలి.



**బ్రెస్ట్ క్యాన్సర్ టెస్ట్..**40 సంవత్సరాల వయసు నుండి ఆడవారు బ్రెస్ట్ క్యాన్సర్ టెస్ట్ చేయించుకోవాలి. ప్రతి సంవత్సరం, రెండు సంవత్సరాలకి ఓ సారి మామోగ్రామ్ చేయించుకోవాలి. వారి కుటుంబంలో ఇప్పటికే క్యాన్సర్ ఉంటే వారు ముందునుంచీ జాగ్రత్తగా ఉండాలి. 30 ఏళ్ళు పైబడిన వారు 3, 4 నెలలకోసారి బ్రెస్ట్ సెల్ఫ్ టెస్ట్ చేయించుకోవాలి. స్త్రీ గైనకాలజిస్ట్‌తో బ్రెస్ట్ టెస్ట్ 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ప్రతి 3 సంవత్సరాలకి, 35 తర్వాత సంవత్సరానికి ఓ సారి చెక్ చేసుకోవాలి.

# బాలకృష్ణతో నాకు మంచి అనుబంధం ఉంది నటి అంజలి

3నటి అంజలితో బాలకృష్ణ దురుసుగా ప్రవర్తించారంటూ కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరలవుతోన్న సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు బాలకృష్ణ అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ వేడుకలో అంజలిని ఆయన నెట్టేశారంటూ కొందరు ప్రచారం చేస్తున్నారు. తాజాగా బాలయ్యతో తనకున్న అనుబంధం గురించి అంజలి పోస్ట్ పెట్టారు. దీంతో ఈ వ్యవహారానికి ఫుల్‌స్టాప్



పడింది.

'బాలకృష్ణ హాజరుకావడం వల్ల 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ప్రీ రిలీజ్ ఈవెంట్ మరింత ఘనంగా జరిగింది. ఆయనంటే నాకు ఎంతో గౌరవం. నాతో ఆప్యాయంగా ఉంటారు. మేమిద్దరం ఎన్నో ఏళ్లుగా స్నేహంగా ఉంటున్నాం. ఈ సినిమా వేడుక సందర్భంగా బాలకృష్ణతో కలిసి మరోసారి వేదిక పంచుకోవడం ఆనందంగా ఉంది' అని రాసుకొచ్చారు. ఈ ఈవెంట్‌లో వీళ్లిద్దరి మధ్య జరిగిన కొన్ని మూమెంట్స్‌కు సంబంధించిన వీడియోను పంచుకున్నారు.

బాలయ్యబాబు కూర్చొన్న దగ్గర ఏ బాటిల్ లేదు.. అదంతా సీజీ: నాగవంశీ

మరోవైపు ఈ విషయంపై నిర్మాత నాగవంశీ స్పందించారు. ఫొటోకు పోజు ఇచ్చేందుకు వెనక్కి జరగాలని బాలయ్య చనువుకొద్దీ అలా చేశారని అన్నారు. నలుగురు వ్యక్తులు ఉన్నప్పుడు తమకున్న పరిచయం, చనువును బట్టి అలా ఎవరైనా చేస్తారని చెప్పారు. ఆ చర్యకు ముందూ.. వెనక ఉన్న పూర్తి వీడియోను చూడకుండా ఇలాంటి వాటిని ప్రచారం చేయడం తగదన్నారు. ఆ తర్వాత బాలకృష్ణ, అంజలి హైఫై అంటూ చేతులతో చప్పట్లు కొడుతున్న దృశ్యాన్ని ఎవరూ చూపించలేదని చెప్పారు.

# ప్రతి జ్ఞాపకంలోనూ మీరుంటారు..

## తండ్రిని గుర్తుచేసుకుంటూ మహేశ్ ఎమోషనల్ పోస్ట్



తెలుగు చిత్ర పరిశ్రమ స్థాయిని పెంచిన నటుడు కృష్ణ. అర్ధ శతాబ్దం పాటు తన సత్తా చాటిన ఈ లెజెండరీ నటుడి జయంతి నేడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలు, అభిమానులు ఆయన్ని గుర్తుచేసుకుంటూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఇక తన తండ్రిని తలచుకుంటూ మహేశ్ బాబు ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.

'పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మిమ్మల్ని ప్రతి క్షణం మిస్ అవుతున్నాను. నా ప్రతి జ్ఞాపకంలోనూ మీరు ఎప్పటికీ జీవించే ఉంటారు' అంటూ కృష్ణ యంగ్ లుక్‌లో ఉన్నప్పటి ఫొటోను మహేశ్‌బాబు పంచుకున్నారు. హీరో సుధీర్ బాబుకూడా కృష్ణను తలచుకుంటూ పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్‌డే మామయ్య. మీ పక్కన కూర్చొని 'హరోం హర' చూడాలనుంది. నేను ఇలాంటి యాక్షన్ సినిమాలో నటించాలని మీరు ఎప్పుడూ ప్రోత్సహించేవారు. ఈ సినిమా మీకోసమే చేశాను. మీరు గర్వపడేలా చేస్తానని హామీ ఇస్తున్నాను' అని రాసుకొచ్చారు.

అశోక్ గల్లా కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'దేవకీ నందన వాసుదేవ'. ఈ సినిమాలోని రెండో పాటను కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. 'జై బోలో కృష్ణ' అంటూ సాగే ఈ పాటను ఆయనకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.




# నజ్రియా 'సూక్ష్మ దర్శిని'

'అంటే సుందరానికీ' విడుదలైన రెండేళ్ల తర్వాత తిరిగి వెండితెరపై సందడి చేసేందుకు సమాయత్తమవుతోంది అందాల తార నజ్రియా నజీమ్. 'రాజా రాణి'లోని తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసిన ఈమె..ఇప్పుడు మలయాళ చిత్రం 'సూక్ష్మ దర్శిని'తో అభిమానుల ముందుకు రానుంది. బసిల్ జోసెఫ్ కథానాయకుడిగా ఎంసీ జితిన్ తెరకెక్కిస్తున్నారు. హ్యాపీ అవర్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఏవీఏ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ విషయాన్ని తన ఇన్‌స్టా వేదికగా తెలుపుతూ..చిత్ర పోస్టర్‌ని పంచుకుంది నజ్రియా. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను మొదలుపెట్టినట్లు ప్రకటించిందీమె. 'సరికొత్త ప్రేమకథతో, ఆకట్టుకునే కథనంతో సినీప్రియులను అలరించేందుకు సిద్ధంగా ఉందీ చిత్రం. సినిమాకి సంబంధించిన మరిన్ని విషయాల్ని త్వరలో వెల్లడించనున్నారు' అని చిత్ర వర్గాలు తెలిపాయి.


# రివ్యూ: భజే వాయు వేగం..

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నూతన దర్శకుడు ప్రశాంత్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'భజే వాయు వేగం'. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా ఎలా ఉందంటే?

చిత్రం: భజే వాయు వేగమ్మ నటీనటులు: కార్తికేయ, ఐశ్వర్య మేనన్, రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, శరత్ లోహితస్వ, పి.రవిశంకర్, కృష్ణచైతన్య, సుదర్శన్ తదితరుల్మ్మ సంగీతం: కపిల్ కుమార్మ్మ ఛాయాగ్రహణం: ఆర్.డి.రాజశేఖర్మ్మ రచన, దర్శకత్వం: ప్రశాంత్ రెడ్డిమ్మ నిర్మాణ సంస్థ: యూవీ కాన్సెప్ట్మ్మ విడుదల తేదీ: 31-05-2024.

గత కొన్నేళ్లుగా ఎదురవుతున్న వరుస పరాజయాలకు 'బెదురులంక 2012' సినిమాతో చెక్ పెట్టారు హీరో కార్తికేయ గుమ్మకొండ . ఈ జోష్‌లోనే ఇప్పుడు 'భజే వాయు వేగం' తో అలరించేందుకు సిద్ధమయ్యారు. 'మిస్ శెట్టి.. మిస్టర్ పొలిశెట్టి', 'గామి' విజయాల తర్వాత యూవీ సంస్థ నుంచి వచ్చిన చిత్రమిది. కొత్త దర్శకుడు ప్రశాంత్ రెడ్డి తెరకెక్కించారు. టీజర్, ట్రైలర్లు ఆసక్తి రేకెత్తించేలా ఉండటంతో ప్రేక్షకుల్లో దీనిపై మంచి అంచనాలేర్పడ్డాయి. మరి, ఈ చిత్ర కథేంటి? అది సినీప్రియులకు ఎలాంటి అనుభూతిని అందించింది? తెలుసుకుందాం పదండి%కథేంటంటే: వరంగల్ సమీపంలోని రాజన్నపేటకు చెందిన కుర్రాడు వెంకట్ (కార్తికేయ). తల్లిదండ్రులు వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకుంటారు. దీంతో అనాథైన వెంకట్‌ను తండ్రి స్నేహితుడు లక్ష్మయ్య (తనికెళ్ల భరణి) చేరదీసి.. తన కొడుకు రాజు (రాహుల్ టైసన్)తో పాటు పెంచి పెద్ద చేస్తాడు. క్రికెటర్ అవ్వాలన్న లక్ష్యంతో వెంకట్.. మంచి ఉద్యోగం సంపాదించాలన్న కోరికతో రాజు ఊరి నుంచి హైదరాబాద్‌కు వస్తారు. కానీ, కొందరు చేసిన కుట్రల వల్ల అనుకున్న లక్ష్యాల్ని చేరుకోలేకపోతారు. దీంతో వెంకట్ క్రికెట్ బెట్టింగ్‌లు వేస్తూ.. రాజు ఓ స్టార్ హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తుంటారు. ఓసారి వాళ్ల తండ్రి అనారోగ్యానికి గురవుతాడు. ఆయన్ని కాపాడాలంటే ఆపరేషన్ చేయాలని.. అందుకు రూ.20 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెబుతారు. దీంతో ఆ డబ్బు సంపాదించే క్రమంలో వెంకట్.. డేవిడ్ (రవిశంకర్) గ్యాంగ్ దగ్గర క్రికెట్ బెట్టింగ్ వేస్తాడు. ఆ బెట్టింగ్‌లో వెంకట్ గెలిచినా.. తను గెలుచుకున్న డబుల్ అమౌంట్ రూ.40లక్షలు ఇచ్చేందుకు డేవిడ్ మనుషులు నిరాకరిస్తారు. పైగా రాత్రి 9గంటల కల్లా రూ.40 లక్షలు ఎదురు ఇవ్వాలని.. లేదంటే చంపేస్తామని బెదిరించి వెళ్తారు. ఈ క్రమంలో వెంకట్ చేసేదేమీ లేక డేవిడ్ కొనుక్కున్న కొత్త కారును తన అన్నతో కలిసి కొట్టేస్తాడు. అయితే దాంట్లో డేవిడ్‌కు చెందిన రూ.8 కోట్లతో పాటు, రూ.5000 కోట్ల హవాలా డబ్బుకు సంబంధించిన రూ.2 వేల నోటు ఉంటుంది. అంతేకాకుండా డేవిడ్ అన్న, హైదరాబాద్ మేయర్ జార్జ్ (శరత్ లోహితస్వ) కొడుకు శవం కూడా ఉంటుంది. దీంతో ఆ కారును దక్కించుకునేందుకు డేవిడ్ తన గ్యాంగ్‌తో వెంకట్ వెంటపడతాడు. మరోవైపు కనిపించకుండా పోయిన జార్జ్ కొడుకు కోసం హైదరాబాద్ పోలీసులంతా సిటీని జల్లెడ పడతారు. మరి, ఆ తర్వాత ఏమైంది? ఓవైపు డేవిడ్ గ్యాంగ్ నుంచి.. మరోవైపు పోలీసుల నుంచి వెంకట్‌కు ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? తన తండ్రిని కాపాడుకునేందుకు తనేం చేశాడు? అసలు జార్జ్ - డేవిడ్‌ల కథేంటి? తన అన్న కొడుకును డేవిడ్ ఎందుకు చంపాడు? ఈ నిజం జార్జ్‌కు తెలిసిందా? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. ఎలా సాగిందంటే: తండ్రి సెంటిమెంట్‌ను.. ఓ క్రైమ్ ఎలిమెంట్‌ను మిళితం చేసి రూపొందించిన థ్రిల్లర్ 'భజే వాయు వేగం'. క్రికెటర్ అవ్వాలన్న లక్ష్యంతో పల్లెటూరి నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ సామాన్య కుర్రాడు.. తండ్రి ప్రాణాలను కాపాడుకునే క్రమంలో ఒక అసాధారణమైన క్రైమ్‌లో ఇరుక్కుంటే దానినుంచి ఎలా బయటపడ్డాడన్నది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. లైన్‌గా చూసుకున్నప్పుడు దీంట్లో ఓ మంచి యాక్షన్ థ్రిల్లర్‌కు కావాల్సిన మసాలాలన్నీ చక్కగా కుదిరినట్లు అనిపిస్తుంది.. ప్రచార చిత్రాల్ని కట్ చేసిన తీరు చూస్తే ఈ చిత్రం టైటిల్ కూడా దీనికి సరిగ్గా కుదిరినట్లే కనిపించింది.. కానీ, తెరపై సినిమా చూస్తున్నప్పుడు కథనమంతా చాలా రొటీన్‌గా నెమ్మదిగా సాగిన అనుభూతి కలుగుతుంది. పైగా దీంట్లో ఉన్న ఒకటి, రెండు ట్విస్టులు కూడా ఊహకు అందేలాగే ఉంటాయి. ఇక నాయకానాయికల మధ్య వచ్చే చిన్న ప్రేమ కథ కూడా ఏమాత్రం మెప్పించదు. విరామ సన్నివేశాలు థ్రిల్ పంచినా.. సినిమాని ముగించిన తీరు అసంతృప్తిగా అనిపిస్తుంది.

హీరోని పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో కూర్చొబెట్టే సీన్‌తో సినిమా ఆసక్తికరంగా మొదలవుతుంది. అక్కడి నుంచి కథ ఫ్లాష్‌బ్యాక్‌లోకి టర్న్ అవుతుంది. కథానాయకుడి బాల్యం.. లక్ష్మయ్య కుటుంబంలోకి వెళ్లాక





వాళ్లతో పెనవేసుకున్న అనుబంధాలు.. క్రికెటర్‌గా మారాలన్న లక్ష్యంతో హైదరాబాద్‌లో అడుగుపెట్టడం.. ఇలా నెమ్మదిగా అతని ప్రపంచాన్ని పరిచయం చేశారు. ఆ వెంటనే జార్జ్, డేవిడ్‌ల నేర చరిత్రను చూపించి ఆసక్తిరేకెత్తించారు. ఈ మధ్యలో వచ్చే నాయకానాయికల లవ్ ట్రాక్ బలవంతంగా ఇరికించినట్లు ఉంటుంది. హీరో తండ్రి అనారోగ్యానికి గురవడం.. డబ్బుల కోసం అతను డేవిడ్ గ్యాంగ్ వద్ద బెట్టింగ్ వేసి గెలవడం.. ఈ క్రమంలో వాళ్ల మధ్య తలెత్తే ఘర్షణతో అసలు కథ మొదలవుతుంది. ఇక ఎప్పుడైతే హీరో డేవిడ్ కారును కొట్టేస్తాడో అక్కడినుంచి సినిమా వేగం పుంజుకుంటుంది. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. కాకపోతే ఆ థ్రిల్‌ను ద్వితీయార్థం ఆసాంతం కొనసాగించలేకపోయాడు దర్శకుడు. వెంకట్ - డేవిడ్‌ల మధ్య నడిచే ఛేజింగ్ ఎపిసోడ్‌లో బలమైన సంఘర్షణ కనిపించదు. ఓ దశలో సినిమా అక్కడక్కడే తిరిగిన అనుభూతి కలుగుతుంది. ఓవైపు జార్జ్ కొడుకు హత్య.. మరోవైపు డ్రగ్స్ కేసు.. ఈ హీరో మెడకు చుట్టుకున్నప్పటినుంచి కథ రసవత్తరంగా మారుతుంది. ఓవైపు డేవిడ్ గ్యాంగ్.. మరోవైపు పోలీసుల నుంచి తప్పించుకొని హీరో తన తండ్రిని ఎలా కాపాడుకుంటాడు.. అతని మెడకు చుట్టుకున్న కేసుల నుంచి ఎలా బయటపడతాడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో కలుగుతుంది. అయితే హీరో ఆ సమస్యల్ని పరిష్కరించుకునే తీరు ఊహలకు తగ్గట్లుగానే ఉంటుంది. ముఖ్యంగా ఓ రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్‌లో సినిమాని ముగించిన తీరు ప్రేక్షకుల్ని ఏమాత్రం మెప్పించదు.

ఎవరెలా చేశారంటే: క్రికెటర్ అవ్వాలనుకునే సగటు మధ్యతరగతి కుర్రాడిగా వెంకట్ పాత్రలో కార్తికేయ చక్కగా ఒదిగిపోయారు. యాక్షన్, ఎమోషన్ సీన్స్‌లో తనదైన నటనతో ఆకట్టుకున్నాడు. ఆయన ప్రేయసిగా ఐశ్వర్య మేనన్ తెరపై అందంగా కనిపించింది.

కాకపోతే వాళ్ల ప్రేమకథలో ఫీల్ లేదు. ఆమె పాత్ర ద్వితీయార్థంలో ఓ ఎపిసోడ్‌లో కీలకంగా నిలుస్తుంది. హీరో సోదరుడిగా రాజు పాత్రలో రాహుల్ టైసన్ తనదైన నటనతో ఆకట్టుకున్నాడు. తండ్రి పాత్రలో తనికెళ్ల భరణి కనిపించిన తీరు బాగున్నా.. ఆయన ప్రతిభకు తగ్గ బలమైన సన్నివేశాలు పడలేదు. ద్వితీయార్థంలో ఆయన పాత్రను పూర్తిగా కోమాలో ఉంచేశారు. ప్రతినాయకుడిగా రవిశంకర్ తనదైన నటనతో భయపెట్టాడు. శరత్ లోహితస్వ, పృథ్వీరాజ్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉన్నాయి. దర్శకుడు ప్రశాంత్ ఎంచుకున్న కథలో కొత్తదనమున్నా.. దాన్ని ఆసక్తికరమైన స్క్రీన్‌ప్లేతో తెరపైకి తీసుకురావడంలో తడబడ్డాడు. ముఖ్యంగా ప్రథమార్థం బాగా నెమ్మదిగా సాగిన అనుభూతి కలుగుతుంది. కపిల్ కుమార్ నేపథ్య సంగీతం బాగుంది. పాటలు ఒక్కటీ గుర్తుంచుకునేలా లేవు. ఆర్.డి.రాజశేఖర్ విజువల్స్ మెప్పిస్తాయి. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com